డిజిటల్ న్యూస్ పేపర్

బుధవారం నవంబర్ 04, 2026

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు ®

Mahanaadu Media

TDP

TELUGU DESAM PARTY

జన

వీట్ఛాభిషేకం

గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్

ఎన్నికలలో ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థిగా

రికార్డు మెజారిటీతో విజయం సాధించిన మా సోదరి

శ్రీమతి **కోవెలమూడి లక్ష్మీ అపర్ణ రవీంద్ర** గారికి

హృదయపూర్వక శుభాకాంక్షలు..

గౌ॥శ్రీమతి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ రవీంద్ర గారు

మేయర్, నగరపాలక సంస్థ, గుంటూరు

బోడేపూడి వెంకట సుబ్బారావు (BSR)

శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యులు, మహానాడు మీడియా అధినేత

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు®

Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం నవంబర్ 04, 2026 || ఎడిటర్: మార్తి సుబ్రహ్మణ్యం

టీమ్ స్పిరిట్‌తో తుఫాన్ల సహాయక చర్యలు

- దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను 4-5 రోజుల్లోనే గాడిన పెట్టాం
- తుఫాన్లు...కరవుపై ఒకేసారి కేంద్ర బృందాలు ఏపీలో పర్యటిస్తున్నాయి
- ప్రకృతి విపత్తులను తట్టుకునేలా శాశ్వత పరిష్కారాలపై అధ్యయనం
- తుఫాన్లలో ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేశాం
- అర్నబ్, మురసు తుఫాన్ల సహాయక చర్యలపై ఆర్టీజీఎస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం



అమరావతి, మహానాడు:

వరుసగా విరుచుకుపడిన అర్నబ్, మురసు తుఫాన్లలో ప్రాణనష్టాన్ని నివారిస్తూ, ఆస్తినష్టాన్ని సాధ్యమైనంతగా తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. వరుస తుఫాన్లపై ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన చర్యలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తుఫాన్ల సమయంలో ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది రాత్రిపగలు అలుపు లేకుండా పనిచేశారని ప్రశంసించారు. ముఖ్యంగా ప్రభావిత జిల్లాల కలెక్టర్లు టీమ్ లీడర్లుగా వ్యవహరించి సహాయక చర్యలను సమర్థంగా సమన్వయం చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి మొదలుకుని స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ టీమ్ స్పిరిట్‌తో పనిచేశారని పేర్కొన్నారు.


అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతోనే సహాయక చర్యలను సమర్థంగా నిర్వహించగలిగామని సీఎం చెప్పారు. ప్రజల ప్రాణాలను కాపాడటం, ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను త్వరగా పునరుద్ధరించడమే లక్ష్యంగా అందరం సమష్టిగా కృషి చేశామని తెలిపారు. విపత్తు సమయంలో ప్రజల కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ మిగతా.. 2లో

సుపరిపాలనకు ప్రజల అండ

గుడ్ పాలిటిక్స్.. గుడ్ గవర్నెన్స్.. ఇదే మా విధానం

పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై సీఎం చంద్రబాబు స్పందన

3 లో



ఇన్‌పుట్ సబ్సిడీ - బీమాతో పెట్టుబడికి రక్షణ

పంటల బీమాపై రైతన్నలకు అవగాహన కార్యక్రమాలు

అన్నదాతలు ముందుకొచ్చేలా వ్యవసాయ శాఖ చొరవ చూపాలి

అధికారులతో టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

4లో





పుర పోరులో తీన్మార్

- మురిసిన మూడు పార్టీలు
- కూటమికే పట్టం కట్టిన పట్టణ ఓటరు
- ఒక్క మున్సిపాలిటీకే వైసీపీ పరిమితం
- అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు కూటమి ఖాతాలోకే
- సీమలో కొద్దిగా పోటీ ఇచ్చిన వైసీపీ
- కూటమికే జై కొట్టిన ఉద్యోగులు
- కడప జిల్లాలో వైసీపీ ఖతం
- జగన్ పులివెందులపై టీడీపీ జెండా
- జగన్ సొంత డివిజన్‌లో వైసీపీ ఓటమి
- జగన్ వల్ల ఒక్క ఓటుతో ఓడిన కార్పొరేటర్ అభ్యర్థి
- ఓటేయకుండానే వెళ్లిన జగన్ తొందరపాటుకు మూల్యం
- విజయవాడలో ఏబీకి మూడో స్థానం
- కూటమిపై మరోసారి పట్టుబిగించిన టీడీపీ

(సుబ్బు)

నగరాలు.. పట్టణాల్లో మరోసారి కూటమి తీన్మార్ వేసింది. కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి లోని టీడీపీ, జనసేన, బీజేపీ మీసం మెలేసింది. రెండేళ్ల కూటమి పాలనకు పట్టణ ప్రజలు ఆమోదముద్ర వేసినట్లు ఫలితాలు స్పష్టం చేశాయి. తొలిసారిగా కార్పొరేషన్లలో మేయర్ అభ్యర్థులకు లక్షల్లో మెజారిటీ రావడం విశేషం.

పుర పోరులో బరిలో దిగిన వైసీపీ కొన్ని చోట్ల మాత్రమే చెప్పుకోదగ్గ పోటీ ఇవ్వగలిగింది. చివరాఖరకు వైసీపీ అధినేత-మాజీ సీఎం జగన్ సొంత పులివెందుల కూడా టీడీపీకే పట్టం కట్టింది.

అంతేనా?.. జగన్ నివసిస్తున్న సొంత డివిజన్‌లో జగన్ తొందరపాటు వల్ల సొంత పార్టీ అభ్యర్థి ఒకే ఒక్క ఓటుతో పరాజయం పాలయ్యారు. మిగతా.. 2లో

ఫాఫం.. జగన్

తన సొంత పులివెందుల లోని సొంత వార్డును కూడా గెలిపించుకోలేక వైసీపీ అధినేత జగన్ చేతులెత్తేశారు. ఎన్నికల సందర్భంగా ఓటు వేసేందుకు వచ్చిన జగన్.. తన ఓటు వేయకుండా, ధర్నా చేసి బెంగళూరు వెళ్లిపోయారు. అదే వైసీపీ అభ్యర్థి కొంపముంచింది. తన 11 వార్డు అభ్యర్థి సరిగ్గా ఒక్క ఓటుతోనే ఓడిపోవడం చర్చనీయాంశంగా మారింది. జగన్ రోజు ఓటు వేసి ఉంటే సొంత పార్టీ అభ్యర్థి గెలిచి ఉండేవారు.



7 లో

తుఫాను సాయంపై కేంద్రానికి విజ్ఞప్తి

7 లో

ఎన్నికల రోజు అరాచకం.. జగన్‌పై కేసు

7 లో

పులివెందుల మహిళలు గెలిచారు

7 లో

కూటమి ప్రభుత్వ పాలనపై పట్టణ, నగర ప్రజలు విశ్వాసం చూపారు

సీమలో 'రాయల' విజయం

- కూటమి దెబ్బకు బద్దలైన జగన్ 'కోట'

(శశి)

రాయలసీమ గడ్డపై కూటమి విజయ దుందుభి మోగించింది. ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సరికొత్త చరిత్ర లిఖించింది.

కడప నుంచి కర్నూలు వరకు, అనంతపురం నుంచి చిత్తూరు వరకు కూటమి సునామీకి వైసీపీ అడ్రస్ గల్లంతైంది. 'రాయలసీమ మా అడ్డా' అని చెప్పుకునే వైసీపీకి ప్రజా తీర్పు చెంపపెట్టులా మారింది. సొంత గడ్డపైనే జగన్ మోహన్ రెడ్డి విలవిలలాడేలా కూటమి అభ్యర్థులు ఏకపక్ష విజయాలతో దూసుకుపోయారు.





ముఖ్యంగా వైఎస్ అడ్డాగా భావించే కడప జిల్లాలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ప్రతిష్టాత్మక బద్వేల్ మున్సిపల్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుంది. రాజంపేట, రాయచోటి, మైదుకూరు మున్సిపాలిటీల్లో టీడీపీ పసుపు జెండా ఎగిరేసింది. ఇక ఎర్రగుంట్ల మున్సిపాలిటీని బీజేపీ తన హస్తగతం చేసుకుంది.

ఇప్పటికే కడప జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఛైర్మన్ పదవులతో పాటు మెజారిటీ వార్డులను ఏకగ్రీవంగా గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసిన కూటమి... లెక్కింపులోనూ అదే జోరు చూపించింది. చివరికి జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందుల లాంటి కంచుకోటలోనూ కూటమి భారీగా వార్డులు, జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుని వైసీపీకి గట్టి షాక్ ఇచ్చింది. మిగతా.. 2లో



08

పురపోరులో ఉద్యోగులు ఏకపక్షం!



08

పంజాబ్‌లో హంగ్ అసెంబ్లీ?



04

ఢిల్లీల కుస్తీ.. గల్లీల దోస్తీ!



04

ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం!

తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై నిరంతరం సంప్రదింపులు జరపాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

తుమ్మిడిహట్టి బ్యారేజ్ పైన మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని వారికి సూచించారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్రకు అందజేయాలని సీఎం స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మిడిహట్టి పైన అధికారులతో సమీక్ష జరిపారు. మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, ఇతర అంశాలపైన అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఇందుకోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామన్నారు. భూముల ముంపుపైన మహారాష్ట్ర ఎలాంటి సర్వే చేయించుకున్నా తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర అధికారులకు కావాల్సిన సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇరిగేషన్ సెక్రటరీ శ్రీధర్, ఇరిగేషన్ ఈఎన్‌సీ (జనరల్) రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





ఇది చంద్రబాబు విజన్

- ఆధారాలతో ఆనంద్ మహీంద్రా ట్వీట్!

9 లో

కాంగ్రెస్ రాక్షస సేన

- వాళ్ల నిందలను మోదీ గరళ కంఠుడిగా భరిస్తున్నాడు
- నిర్మల్ మహా పాదయాత్రలో కాంగ్రెస్, ఇండీ కూటమిపై బండి సంజయ్ ధ్వజం

నిర్మల్, మహానాడు:

నిర్మల్ మహా పాదయాత్రకు హాజరైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్, ఇండీ కూటమి పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ రాక్షస సేన అని వ్యాఖ్యానిస్తూ.. ఆ పార్టీ చేస్తున్న నిందలను ప్రధాని నరేంద్ర మోదీ గరళ కంఠుడిలా భరిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు..

బండి సంజయ్ ప్రసంగిస్తుండగా కార్యకర్తలు 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు. దీంతో 'సీఎం.. సీఎం' అంటే మైక్ బంద్ చేస్తానంటూ ఆయన కార్యకర్తలను మందలించారు. నిర్మల్ గడ్డ కాషాయ అడ్డా. నిర్మల్‌కు వచ్చి 'సర్' వద్దంటే వీపంతా సాఫ్ చేయండి. 2004లో మాజీ ప్రధాని పీవీ, ఆ తర్వాత ఎమ్మెస్సార్ వంటి నాయకులు చనిపోయి ఏళ్లు గడుస్తున్నా ఇంకా ఓటర్లుగానే ఉన్నారు. వాళ్ల ఓట్లు తీసేయాలా? వద్దా? చనిపోయిన వారి ఓట్లను, డూప్లికేట్ ఓట్లను తొలగించాలి. ఇటలీ సంతతి వాళ్లు ప్రధాని కావాలని కలలు కంటున్నారు. కాంగ్రెస్ రాక్షస సేన. వాళ్ల నిందలను మోదీ గరళ కంఠుడిగా భరిస్తున్నారు. రాహుల్ గాంధీ.. మీ ముత్తాత, నానమ్మ, నాయన హయాంలో ఎస్ఐఆర్ చేపడితే కాంగ్రెస్ పార్టీ ఎందుకు వ్యతిరేకించలేదు?

రాహుల్ గాంధీకి ఎస్ఐఆర్‌పై మిగతా.. 2లో



మురసు తుపాను - కన్నీళ్లలోనూ కనిపించిన కరుణ!


తుపాను అంటే కేవలం గాలి, వాన కాదు. ఒక తల్లి చంటిబిడ్డను గుండెకు హత్తుకుని, ఆరిపోయిన దీపాల మధ్య తెల్లవారుతుందా అని ఎదురుచూసే రాత్రి. మురసు తుపాను ఆ రాత్రిని మరోసారి మన ముందుంచింది.

డోర్నాల వద్ద గంటకు 107 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులు పైకప్పులను, చెట్లను, ఎన్నో కలలను కుదిపేశాయి. 15 జిల్లాల్లోని 132 మండలాల్లో కోట్లాది గుండెలు ఆ రాత్రి దడదడలాడాయి. అది ఒక రైతు కళ్లముందే కష్టం నీటిపాలవుతున్న క్షణం.

అయినా ఈసారి ఒక మార్పు కనిపించింది. భయం చీకటిలో కాక, ముందస్తు జాగ్రత్తల వెలుగులో ఎదురైంది. 3.77 కోట్ల ఫోన్లు ఒకేసారి హెచ్చరికలతో మోగాయి. తమ ఇంట్లో నిండు గర్భంతో ఉన్న 3,066 మంది అమ్మలను, పురిటి నొప్పులు మరువని 1,008 మంది బాలింతలను తుపాను రాకముందే సురక్షిత ఆసుపత్రులకు చేర్చారు.

ఇంకా కళ్లు తెరవని పసికందులు, తమ పుట్టకతోనే ఒక తుపానును చూశారు. కానీ వారిపై వాన చినుకు కూడా పడకుండా చూసింది ఒక వ్యవస్థ.

171 పునరావాస కేంద్రాల్లో 10,805 మంది తలదాచుకున్నారు. వారికి 14,810 ఆహార పొట్లాలు అందాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్



బృందాలు, 725 వైద్య బృందాలు, 362 అంబులెన్సులు, చెట్లను తొలగించేందుకు కదిలిన 185 అగ్నిమాపక బృందాలు... వీరంతా ఈ రాత్రి నిద్రపోని కళ్లు. "ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడగలిగాం" అని ముఖ్యమంత్రి మిగతా.. 2లో

మేడిగడ్డ బ్యారేజ్ చెక్కుచెదరలేదు

- మేడిగడ్డ వద్ద 85 పిల్లర్లు నిటారుగా ఉన్నాయి.కూలిపోయిందన్న ప్రచారం పచ్చి అబద్ధం
- కేసీఆర్ పేరు రాకూడదనే దుర్బుద్ధితోనే నీళ్లను సముద్రం పాలు చేస్తున్నారా?
- రెండు టీఎంసీల ప్రవాహం ఉన్నా ఎత్తిపోయరా?.
- పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వ మొద్దునిద్ర
- కాంగ్రెస్ అబద్ధాల ప్రచారం బట్టబయలైంది
- రైతుల పంటలను కాపాడటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం
- సాగునీరు విడుదల చేయకపోతే కేటీఆర్ నాయకత్వంలో రైతు పోరుబాట
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్



మేడిగడ్డ: మేడిగడ్డ బ్యారేజ్ కొట్టుకుపోయిందని, కూలిపోయిందని కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తోన్న ప్రచారం పూర్తిగా పచ్చి అబద్ధమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను, రైతుల గోసను స్వయంగా చూసిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మొదట కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ప్రాణహిత-గోదావరి సంగమ ప్రాంతాన్ని, సిరోంచ, కాళేశ్వరం మధ్య గోదావరి బ్రిడ్జ్ వద్ద ఉన్న నీటి ప్రవాహాన్ని, కన్నెపల్లి పంప్‌హౌస్ ప్రాంతాన్ని పరిశీలించి తదనంతరం నేరుగా మేడిగడ్డ మిగతా.. 2లో

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు ®

Mahanaadu Media

2

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం నవంబర్ 04, 2026 ||

మురసు తుపాను - కన్నీళ్లలోనూ కనిపించిన కరుణ!

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. ఆ మాట వెనక ఎందరో పేరు తెలియని వారి శ్రమ ఉంది.

కానీ గుండె బరువెక్కే నిజం ఒకటుంది. కృష్ణా, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పొలాల్లో నీళ్లు నిలిచాయి. 30,661 హెక్టార్ల పంట దెబ్బతిందని అంకెలు చెబుతాయి. కానీ ఆ అంకె వెనక కనిపించేది వేరు: కంకులు వంగిన చేనును చూస్తూ మౌనంగా నిలబడిన రైతు, అప్పు తెచ్చి విత్తనం వేసిన చేతులు, పిల్లల చదువు కోసం, కూతురి పెళ్లి కోసం దాచుకున్న ఆశలు. ప్రాణం నిలిచింది.

నిజమే. కానీ బతుకుదెరువు నీటిలో కొట్టుకుపోతే, ఆ ప్రాణానికి అర్థం ఏముంది? సాయం ఆలస్యమైతే అది రెండో తుపానే అవుతుంది అనే నాయకుడు శ్రమిస్తున్నారు.

అయితే ఈ వానకు మరో ముఖం కూడా ఉంది. తీసుకున్న చేతితోనే ఆకాశం ఇచ్చింది కూడా. వర్షపాత లోటు 53 నుంచి 28.9 శాతానికి తగ్గింది. భూగర్భ జలాలు ఒక్కరోజులోనే 0.45 మీటర్లు పెరిగాయి. చెరువుల్లోకి, రిజర్వాయర్లలోకి కొత్త నీరు చేరింది. ఈ రోజు కన్నీరు పెట్టిన నేలే, రేపటి పంటకు ఊపిరి పోసుకుంటుంది.

"ప్రతి నిర్ణయం డేటా ఆధారంగా జరగాలి" అని సీఎం చెప్పారు. నిజమే, కానీ ప్రతి అంకె వెనక ఒక మనిషి ఉన్నాడని పారదర్శకంగా జరగాలని చెప్పిన మాట అది అని మరువకూడదు. రైతు కన్నీరు తుడిచే వరకు, చివరి ఇల్లు నిలబడే వరకు ఈ అప్రమత్తత, ఈ ఆత్మీయత కొనసాగాలి. అప్పుడే "మురసు" ఒక విపత్తు పేరుగా కాక, కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలిచిన జ్ఞాపకంగా మిగులుతుంది.

మేడిగడ్డ బ్యారేజ్ చెక్కుచెదరలేదు

మొదటిపేజీ తరువాయి..

బ్యారేజీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరి నీటి ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం బ్యారేజ్ పైకి వాహనాలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు వారితో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి BRS ప్రతినిధులు వాగ్వివాదానికి దిగారు.

ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజ్ మొత్తం 85 పిల్లర్లతో నిటారుగా చెక్కుచెదరకుండా నిలబడి ఉన్న వాస్తవాన్ని స్వయంగా మీడియా కెమెరాల సాక్షిగా ప్రజలందరూ గమనించవచ్చని పేర్కొన్నారు. గత మూడు వర్షాకాలాల్లో సంభవించిన భారీ వరదలు, లక్షలాది క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకొని నిలబడిన ఈ బ్యారేజీలో ఒక్క పిల్లర్ కూడా కొట్టుకుపోలేదని స్పష్టం చేశారు.

కేవలం రెండు మూడు పిల్లర్లకు చిన్నపాటి మరమ్మతులు అవసరమైతే, వాటిని మూడేళ్లుగా బాగుచేయడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందంటూ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రస్తుత కరువు పరిస్థితుల్లోనూ మేడిగడ్డ వద్ద దాదాపు 22,000 క్యూసెక్కుల ప్రవాహం (రోజుకు సుమారు 2 టీఎంసీల మేర నీరు) వృథాగా దిగువకు తరలిపోతోందని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కన్నెపల్లి పంపులను ఆన్ చేసి ఆ నీటిని ఎత్తిపోస్తే ఎస్సారెస్పీ (SRSP), నిజాంసాగర్ సహా మిడ్ మానేరు, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి రిజర్వాయర్లన్నింటినీ నింపవచ్చని వివరించారు.

రోజుకు ఒక టీఎంసీ చొప్పున 90 రోజులు నీటిని ఎత్తిపోస్తే ఎస్సారెస్పీ ప్రాజెక్టును పూర్తిగా నింపవచ్చని, రోజుకు అర టీఎంసీ చొప్పున నెలన్నర రోజులు పంపింగ్ చేస్తే 18 టీఎంసీల సామర్థ్యం గల నిజాంసాగర్‌ను పూర్తిగా నింపే అవకాశముందని గుర్తుచేశారు.

నీరు లేక గుత్ప, అలీసాగర్, చౌట్‌పల్లి హన్మంత్రెడ్డి, నవాబు, వేంపల్లి, సారంగాపూర్, మెంట్రాజ్ పల్లి లిఫ్టుల కింద, నిజాంసాగర్ ఆయకట్టు కింద లక్షలాది ఎకరాల పంటలు ఎండుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

గోదావరి జలాలను ఎత్తిపోసి చెరువులు, రిజర్వాయర్లు నింపితే కేసీఆర్ గారికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ద్వేషపూరితమైన దుర్బుద్ధితోనే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని ఎత్తిపోయకుండా సముద్రం పాలు చేస్తోందని ఆరోపించారు. ఇక్కడ నీటిని దిగువకు వదిలేస్తుంటే, చంద్రబాబు నాయుడు ఆ నీటిని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం వరకు తరలించుకుపోతున్నారని, కానీ తెలంగాణలో పక్కనే ఉన్న ప్రాజెక్టులకు మాత్రం ఈ ప్రభుత్వం నీరివ్వడం లేదని దుయ్యబట్టారు.

తుమ్మిడిహట్టి వద్ద ప్రస్తుతం కేవలం 4,000 క్యూసెక్కుల ప్రవాహం మాత్రమే ఉంటే, మేడిగడ్డ వద్ద 22,000 క్యూసెక్కుల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, అక్కడ ప్రాజెక్టు కడతామని చెప్పడం ప్రజలను మోసగించే సరికొత్త డ్రామా అని కొట్టిపారేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాక్షస వైఖరిని, దుర్బుద్ధిని విడనాడి, ఇప్పటికైనా తక్షణమే మోటార్లు ఆన్ చేసి వృథాగా పోతున్న నీటిని ప్రాజెక్టులకు ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించి సాగునీరు అందించకపోతే తెలంగాణ రైతుల ఉసురు తగులుతుందని హెచ్చరించారు. తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతాంగాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున 'రైతు పోరుబాట' ఉద్యమాన్ని చేపడతామని శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.

ఈ పర్యటనలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ విప్ గంప గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, జాజాల సురేందర్, హన్మంత్ షిండే,పుట్ట మధు,విఠల్ రావు, షేక్ ముజీబుద్దీన్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాక్షస సేన

మొదటిపేజీ తరువాయి..

అవగాహనే లేదు. ఈ దేశ పౌరులే ప్రధానిని, ఎంపీలను, ఎమ్మెల్యేలను నిర్ణయించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్ లాంటి కౌన్ కిస్కా గాళ్లు ప్రధాని, సీఎంను నిర్ణయిస్తామంటే ఊరుకునేది లేదు. అలాంటి కౌన్ కిస్కా గాళ్లను ఉరికించి ఉరికించి బట్టలూడదీసి కొడతాం. సీఏఏ, ఎన్ఆర్సీలను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి. ఎస్ఐఆర్ కోరుతూ అమిత్ షా పాదయాత్ర చేస్తే లక్షలాది మంది తరలివచ్చి మద్దతు పలికారు.

అమిత్ షాకు వందనం చేస్తే నన్ను, రామచంద్రరావును బీఆర్ఎస్, కాంగ్రెస్ లుచ్చాగాళ్లు కించపరుస్తూ ట్రోల్ చేస్తున్నారు. మాకు మీలాగా గ్లాసులో మందు పోసే సంస్కృతిని నేర్పలేదు. డబ్బు సంచులు ఢిల్లీ పెద్దలకు పంపే సంస్కృతిని నేర్పలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలారా.. మిమ్మల్ని ఉరికించి కొట్టే రోజులు రాబోతున్నాయి. తెలంగాణ గడ్డపై ఇకపై రంగురంగుల జెండాలకు తావు లేదు. ఇకపై ఎగరబోయేది కాషాయ జెండానే. తెలంగాణ ప్రజలంతా కాషాయ జెండానే కోరుకుంటున్నారు. రామచంద్రరావు నాయకత్వంలో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొస్తాం.

కరెంటు లేక, నీళ్లు లేక ప్రజలు బాధపడుతున్నారు. పెన్షన్లు రాక వృద్ధులు, ఉద్యోగాలు రాక నిరుద్యోగులు, మహిళలతో సహా అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలి కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి ఎస్ఐఆర్ పేరుతో డ్రామాలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలారా.. మీరిలాగే చేస్తే త్వరలోనే ఎన్ఆర్సీని తీసుకొచ్చి తీరుతాం.

సీమలో 'రాయల్' విజయం

మొదటిపేజీ తరువాయి..

ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సొంత నియోజకవర్గం కుప్పంలో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది. కుప్పం మున్సిపాలిటీలోని మొత్తం 32 వార్డులనూ టీడీపీ కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేసింది. గతంలో కుప్పంలో గెలిచామని గొప్పలు చెప్పుకున్న వైసీపీకి... ఈసారి ఒక్కటంటే ఒక్క వార్డు కూడా దక్కని పరిస్థితి ఎదురైంది. చంద్రబాబు వ్యూహాల ముందు జగన్ మార్క్ రాజకీయం ఘోరంగా విఫలమైంది.

ఒక్క మాటలో చెప్పాలంటే... స్థానిక సంస్థల పోరులో చంద్రబాబు దెబ్బకు సొంత ప్రాంతంలోనే జగన్ కకావికలమయ్యారు. కూటమి సీనియర్ నేతల సమన్వయం, పవన్ కళ్యాణ్ మద్దతు, బీజేపీ కూటమి బలం రాయలసీమ వ్యాప్తంగా కూటమికి 'రాయల్' విజయాన్ని అందించాయి. నిన్నటివరకు తమకు తిరుగులేదనుకున్న వైసీపీకి ఈ ఫలితాలు పెద్ద మింగుడుపడని నిజంగా మారాయి. ఆంధ్రప్రదేశ్ స్థానిక పోరులో నమోదైన ఈ విజయం.. రాష్ట్ర రాజకీయాల్లో ఓ సరికొత్త అధ్యాయానికి తెరలేపింది.

పుర పోరులో తీన్మార్

మొదటిపేజీ తరువాయి..

కడప జిల్లా యావత్తూ కూటమి గాలికి వైసీపీ కొట్టుకుపోయింది. మొత్తంగా పురపోరులో వైసీపీకి దక్కింది ఒకే ఒక స్థానమే.

ఇక రాష్ట్ర వ్యాప్తంగా అందరినీ ఆకర్షించిన విజయవాడ పోరులో.. స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగిన మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు మూడవ స్థానం దక్కింది. తొలుత ఆయనకు మూడవ స్థానం దక్కుతుందని చాలామంది భావించినప్పటికీ.. పెద్ద పార్టీలకు ధీటుగా చేసిన ప్రచారం.. ఆయన ఆకర్షణీయ ప్రసంగాలు.. సోషల్‌మీడియా ప్రచారం.. వైసీపీ అభ్యర్థి ప్రచారంలో వెనకబడటం.. కమ్మ సామాజికవర్గ కోణంలో ఏబీకి రెండవ స్థానం దక్కుతుందని, ఆ మేరకు ఆయనకు 50 నుంచి 80 వేల ఓట్లు వస్తాయన్న ప్రచారం జరిగింది. క్రాస్ ఓటింగ్ జరుగుతుందన్న ప్రచారం జరిగింది. అయితే ఆయనకు వచ్చిన ఓట్లు నిరాశ కలిగించాయి. ఆ ప్రకారంగా ఆయనకు మద్దతునిచ్చిన వామపక్షాలు, కాంగ్రెస్‌కు ఓటర్లు లేరని.. వచ్చిన ఆ ఓట్లు కూడా తటస్తులు-విద్యావంతులేవని స్పష్టమయింది. కాంగ్రెస్ ఆయనకు మద్దతు ప్రకటించినప్పటికీ, పీసీసీ చీఫ్ షర్మిల సహా ఏ ఒక్క అగ్రనేత ప్రచారానికి రాకపోవడం గమనార్హం. మొత్తంగా రాష్ట్రంలో కూటమికి దాదాపుగా ఎక్కడా ప్రతిఘటన లేకుండానే, అన్ని స్థానాలు కైవసం చేసుకోవడం విశేషం.

ప్రభుత్వ ఉద్యోగులు కూడా కూటమికే జైకొట్టడం విశేషం. అయితే కొన్ని చోట్ల వైసీపీకి సైతం సంతృప్తికర స్థాయిలోనే ఓట్లు పోలవడం విశేషం. అంటే వైసీపీ వైపు కూడా ఉద్యోగుల్లో ఒక వర్గం మొగ్గు చూపుతున్నట్లు కనిపించింది. నిజానికి గత రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే.. ఈ ఎన్నికల్లో కూడా ఉద్యోగులు వైసీపీకి ఓటు వేయకూడదు. కానీ కొన్ని ప్రాంతాల్లో ఎక్కువగా పోస్టల్ ఓట్లు పోలవడం విశేషం.

మొత్తంగా చూస్తే.. గత అసెంబ్లీ విషాదంతో పోలిస్తే, ఈ ఎన్నికలతో వైసీపీ కొద్దిగా కోలుకున్నట్లు ఫలితాలు చాటాయి. సీట్లు రాకపోయినా ఆమేరకు ఓట్లు బాగానే సంపాదించడం విశేషం. వైసీపీ నేతలు పెద్దగా సీరియస్‌గా పనిచేయకపోయినా, అగ్రనేతలెవరూ ప్రచారానికి రాకపోయినా.. వైసీపీ తన ఓటర్లు ఎంతమంది అన్నది నిరూపించుకుంది.

మొత్తం 9 కార్పొరేషన్లకు తొమ్మిది కూటమి అభ్యర్థులు విజయం సాధించగా.. మున్సిపాలిటీల్లో కూటమి 79, వైసీపీ 1, ఇతరులు రెండు స్థానాల్లో విజయం సాధించారు.

గుంటూరు కార్పొరేషన్‌లో కోవెలమూడి లక్ష్మీ అపర్ణ (టీడీపీ), విజయవాడలో వంగవీటి రాధాకృష్ణ (జనసేన), విశాఖలో ముక్కా శ్రావణి (టీడీపీ), తిరుపతిలో మన్నె శ్రీనివాస ప్రసాద్, చిత్తూరులో కఠారి హేమలత, బందురులో షేక్ అబీదా, ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు, కడపలో మట్టి సువర్ణ విజయం సాధించారు.

ఇక ఇచ్ఛాపురం, పలాస-కాశీబుగ్గ, నర్సీపట్నం, కొవ్వూరు, మండపేట, ఆకివీడు, పిఠాపురం, జంగారెడ్డి గూడెం, ఉయ్యూరు, నందిగామ, జగ్గయ్యపేట, కొండపల్లి, గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, రేపల్లె, కనిగిరి, ఆత్మకూరు, ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు (నంద్యాల), కల్యాణదుర్గం, తాడిపత్రి, గుత్తి, పెనుగొండ, కమలాపురం రాజంపేట, ప్రొద్దుటూరు, బద్వేల్, మైదుకూరు, మదనపల్లి, పుంగనూరు, రాయచోటి, వెంకటగిరి, సూళ్లూరుపేట, పలమనేరు, కుప్పం, నగరి, పులివెందుల, బొబ్బిలి, మాచర్ల, బుచ్చిరెడ్డిపాలెం, కల్యాణదుర్గం, డోన్, హిందూపురం, రామచంద్రాపురం, వినుకొండ, మార్కాపురం, రాయదుర్గం, గుంతకల్, ధర్మవరం, చీమకుర్తి, అద్దంకి మున్సిపాలిటీలను టీడీపీ కైవసం చేసుకుంది.

గొల్లప్రోలు, తుని, పిఠాపురం ముమ్మడివరం, అమలాపురం, నిడదవోలు, నర్సాపురం, పెడన, తిరువూరు, తెనాలి, దర్శి, మడకశిర, పుట్టపర్తి, పాలకొండ, పుత్తూరు మున్సిపాలిటీలను జనసేన కైవసం చేసుకుంది.

ఇక గూడూరు, ఎర్రగుంట్ల, యలమంచిలి, గిద్దలూరు మున్సిపాలిటీలపై బీజేపీ జెండా ఎగిరింది.

(ఇంకా వుంది)

నాడు కుప్పం.. నేడు పులివెందుల

వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో.. వైసీపీ నాటి విపక్షమైన టీడీపీని భయభ్రాంతులకు గురిచేసింది. టీడీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా పోలీసులను ప్రయోగించింది. నో డ్యూస్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధించింది. ఇక టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో వార్ వన్ సైడే జరిగింది. వైసీపీ కర్ర పెత్తనం చేసి అక్కడ తన ఆధిక్యం చూపింది. టీడీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంది. ఇప్పుడు కూటమి పాలనలో.. జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని పులివెందులను, దాదాపు అదే పద్ధతిలో టీడీపీ గెలుచుకుంది. కాకపోతే నాడు అసలు ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీకి అసలు నామినేషన్లు వేసే అవకాశం లేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో స్వేచ్ఛగా నామినేషన్లు వేసిన దృశ్యాలు కనిపించాయి. అదే తేడా!

అఖండ విజయానికి అభినందనలు

- కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి దక్కిన గుర్తింపు ఈ విజయం
- కూటమి మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ, కార్పొరేటర్లకు అభినందనలు
- కోవెలమూడి రవీంద్ర ఏడాది పాలనకు ప్రజలిచ్చిన గుర్తింపు
- శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు బోడేపూడి వెంకట సుబ్బారావు



గుంటూరు, మహానాడు: గుంటూరు కార్పొరేషన్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన కూటమి మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ, కార్పొరేటర్లకు శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు బోడేపూడి వెంకట సుబ్బారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ విజయం కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోవెలమూడి రవీంద్ర ఏడాది పాటు మేయర్‌గా ప్రజలకు అందించిన సేవలకు ప్రజలు ఇచ్చిన గుర్తింపే లక్ష్మీ అపర్ణ అఖండ విజయమని అన్నారు. ఏడాది కాలంలో నాని గారు గుంటూరులో అభివృద్ధి పనులను పరుగులు తీయించారని, ఆ అభివృద్ధి కొనసాగాలనే ఆకాంక్షతోనే లక్ష్మీ అపర్ణ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు.

రాజధాని అమరావతిలో భాగంగా గుంటూరు కార్పొరేషన్‌ను మోడల్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో లక్ష్మీ అపర్ణ ముందడుగు వేయాలని బోడేపూడి వెంకట సుబ్బారావు ఆకాంక్షించారు. జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంస పాలనను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదని వ్యాఖ్యానించారు. ఈవీఎంలైనా, బ్యాలెట్ పేపర్లయినా ప్రజల తీర్పు మాత్రం కూటమి వైపే ఉందని పేర్కొన్నారు.

సూపర్ సిక్స్ హామీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0 పథకాలు కూటమి విజయానికి బాటలు వేశాయని తెలిపారు. ఈ అద్భుత విజయం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన కూటమి కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితమని పేర్కొన్నారు. పార్టీల జెండాలు మోస్తూ పోరాడిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతూ సెల్యూట్ చేస్తున్నట్లు బోడేపూడి వెంకట సుబ్బారావు పేర్కొన్నారు.



గుంటూరు కూటమి మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ 1,020128 ఆధిక్యంలో గుంటూరు కూటమి మేయర్ అభ్యర్థిగా విజయం సాధించారు అధికారుల నుండి డిక్లరేషన్ అందుకుంటున్న లక్ష్మీ అపర్ణ ఆమెతోపాటు కోవెలమూడి రవీంద్ర పలువురు సీనియర్ టిడిపి నేతలు ఉన్నారు.



సత్తెనపల్లి పట్టణం నరసరావుపేట రోడ్ లోని కల్వర్టును మరియు మాచర్ల రోడ్డులోని కల్వర్టు పూడికతీత పనులను పరిశీలించినతెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

టీమ్ స్పిరిట్‌తో తుఫాన్ల సహాయక చర్యలు

మొదటిపేజీ తరువాయి..

అభినందనలు తెలియజేశారు. విపత్తు నిర్వహణలో రక్షణ, సహాయక చర్యలు, పునరావాసం అనే మూడు అంశాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చామని చెప్పారు. తుఫాన్ల గమనాన్ని, గాలుల వేగాన్ని, వర్షపాత అంచనాలను నిరంతరం విశ్లేషిస్తూ ముందస్తు ప్రణాళికతో వ్యవహరించామని వెల్లడించారు.

ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి యంత్రాంగానికి ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని చేరవేశామని, అవేర్ వ్యవస్థ ద్వారా అందిన డేటాను విశ్లేషించి నిర్ణయాలు తీసుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. గాలుల వేగం, వర్షపాతం, వరద నిర్వహణ, నీటి మళ్లింపు తదితర అంశాలపై చేసిన అంచనాలు క్షేత్రస్థాయి వాస్తవాలతో పోల్చినప్పుడు 90 శాతం వరకు సరైనవిగా తేలాయని పేర్కొన్నారు. ముంపు గ్రామాలు, తుఫాను ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక సిబ్బంది, పరికరాలను అక్కడ మోహరించడంతో సహాయక చర్యలను వేగంగా చేపట్టగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు.

20 రోజులు పట్టే పనిని 4-5 రోజుల్లోనే పూర్తి చేశాం

తుఫాన్ల కారణంగా వివిధ జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి కేవలం 4–5 రోజుల్లోనే సరఫరాను చాలావరకు పునరుద్ధరించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సుమారు 31 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోగా, 4,095 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, 548 సబ్‌స్టేషన్ల పరిధిలో సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. ఇంత భారీగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పూర్తిస్థాయిలో గాడిలో పెట్టేందుకు సాధారణంగా కనీసం 20 రోజుల సమయం పట్టేదని, అయితే పక్కా ప్రణాళిక, సమన్వయం, సిబ్బంది అంకితభావంతో నాలుగైదు రోజుల్లోనే పునరుద్ధరణ సాధ్యమైందని సీఎం చంద్రబాబు వివరించారు.

విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ నిరంతరం పనిచేశారని చెప్పారు. భారీ వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా చెట్లను తొలగిస్తూ, కూలిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారని, స్తంభాలు పాతేందుకు పెద్ద సంఖ్యలో డ్రిల్లింగ్ యంత్రాలను వినియోగించామని తెలిపారు. ఆక్వా చెరువుల్లోనూ విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వేలాది చెట్లు నేలకొరిగినా సిబ్బంది వర్షంలోనే వాటిని తొలగించి పునరుద్ధరణ పనులు కొనసాగించారని పేర్కొన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేసి సరఫరాను త్వరగా పునరుద్ధరించారని ముఖ్యమంత్రి అభినందించారు.

5 వేల మంది గర్భిణుల తరలింపు... 1029 కాన్పులు

తుఫాన్ల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు, వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు, వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన సుమారు 5 వేల మంది గర్భిణులను ముందుగానే గుర్తించి ఆస్పత్రులకు తరలించామని వెల్లడించారు. ఈ వారం రోజుల్లోనే 1,029 మంది గర్భిణులకు ప్రసవాలు జరిగాయని వివరించారు. గర్భిణులు, నవజాత శిశువుల ఆరోగ్య భద్రతకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించామని చెప్పారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్సులు, అత్యవసర మందులు, పాము కాటు నివారణకు అవసరమైన యాంటీ స్నేక్ వెనమ్‌ను అందుబాటులో ఉంచామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టామని, అంటువ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. 17 జిల్లాల్లోని 19,265 రేషన్ దుకాణాల్లో రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.

పొరుగు రాష్ట్రాలు, కేంద్రం సహకారం తీసుకున్నాం

విద్యుత్ పునరుద్ధరణతో పాటు ఇతర సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు పొరుగు రాష్ట్రాల సహకారం తీసుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో ఒడిశాలో తుఫాను సహాయక చర్యల కోసం మన రాష్ట్రం నుంచి సిబ్బందిని పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటక ముఖ్యమంత్రులతో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడి అదనపు సిబ్బందిని పంపాలని కోరినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పరిస్థితిని కేంద్రానికి ఎప్పటికప్పుడు వివరించామని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ మాట్లాడగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని సీఎం చంద్రబాబు తెలిపారు.

కేంద్ర బృందాలు రాష్ట్రానికి వచ్చి నష్టాన్ని అంచనా వేశాయని, అర్నబ్ తుఫాను నష్టంపై రూ.4,526 కోట్లతో మధ్యంతర నివేదికను కేంద్రానికి పంపినట్లు చెప్పారు. త్వరలో పూర్తిస్థాయి నివేదికను అందజేస్తామని వెల్లడించారు. అర్నబ్ తుఫాను కారణంగా 3.52 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23,211 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మురసు తుఫాను నష్టంపై కూడా ప్రాథమిక అంచనాలు సిద్ధం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

11 టీఎంసీల నీరు రిజర్వాయర్లకు... 25 టీఎంసీలు చెరువుల్లోకి

ఒకవైపు తుఫాన్లు, మరోవైపు ఎల్‌నినో ప్రభావం రాష్ట్రాన్ని ఇబ్బంది పెడుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాన్ల ద్వారా వచ్చిన నీటిని వృథా కాకుండా భద్రపరిచేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. చెరువులకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, వచ్చిన నీటిని అవసరమైన ప్రాంతాలకు మళ్లించామని చెప్పారు. ఈ రెండు తుఫాన్ల ద్వారా వచ్చిన నీటిలో 11 టీఎంసీలను రిజర్వాయర్లకు మళ్లించగలిగామని, మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో మరో 25 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రెండుసార్లు తుఫాన్లు వచ్చినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 28 శాతం లోటు వర్షపాతం ఉందని, ముఖ్యంగా రాయలసీమలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయని తెలిపారు.

తీరప్రాంతం తుఫాన్లతో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, రాయలసీమ కరవుతో సతమతం అవుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపాలంటే పోలవరం సహా ప్రాధాన్యమున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

గతంలో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఏవీఎస్ రెడ్డితో మాన్యువల్ రూపొందించామని, హుద్‌హుద్ తుఫాను సమయంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టక్కర్‌తో విపత్తు నిర్వహణ మాన్యువల్ తయారు చేయించామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

తుఫాన్లపై ఓ మాన్యువల్‌ను రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. ఇప్పుడు అర్నబ్ తుఫాను నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం పర్యటిస్తుండగా, ఎల్‌నినో పరిస్థితులను అంచనా వేసేందుకు మరో బృందం క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరుపుతోందన్నారు. ఈ బృందాలు పర్యటిస్తున్న సమయంలోనే మురసు తుఫాను ముప్పు రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందన్నారు.

ఒక రాష్ట్రం ఒకేసారి ఇన్ని విపత్తులను ఎదుర్కోవడం ఇదే తొలిసారని, తాను కూడా ఇలాంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

అధ్యయనం... ప్రత్యామ్నాయం... శాశ్వత పరిష్కారం

తుఫాన్ల సమయంలో ఎదురైన అనుభవాలను సమగ్రంగా విశ్లేషించి భవిష్యత్తులో నష్టాలను తగ్గించే శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈదురుగాలులను తట్టుకునేలా విద్యుత్ స్తంభాల నిర్మాణంలో మార్పులు చేయాలా? లేక ప్రత్యామ్నాయ సాంకేతిక పరిష్కారాలను అనుసరించాలా? అన్నది పరిశీలిస్తున్నామని చెప్పారు. తుఫాన్ల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పంటల సాగు సీజన్‌లో మార్పులు చేయాలా? ప్రకృతి విపత్తులను తట్టుకోగలిగే ప్రత్యామ్నాయ వంగడాలను ప్రోత్సహించాలా? అన్న అంశాలను వ్యవసాయ నిపుణులతో చర్చిస్తామని తెలిపారు.

ఈసారి రైతులందరికీ పంటల బీమా చేయించామని, బీమాతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందుబాటులోకి వస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. తుఫాన్లు సహా ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులు నష్టపోకుండా ఉండేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఉరవకొండలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు

- ఐదు గ్రామాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పలు కుటుంబాలు టీడీపీలో చేరిక

ఉరవకొండ: నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. బెళుగుప్ప, కూడేరు మండలాలకు చెందిన ఐదు గ్రామాల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

అనంతపురంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వగృహంలో ఆయన సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు

Mahanaadu Media

3

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం నవంబర్ 04, 2026

సుపరిపాలనకు ప్రజల అండ

గుడ్ పాలిటిక్స్.. గుడ్ గవర్నెన్స్.. ఇదే మా విధానం

పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై సీఎం చంద్రబాబు స్పందన

అమరావతి, మహానాడు:

కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సుపరిపాలనకు స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పు ద్వారా మద్దతు తెలిపారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానిక ఎన్నికల ఫలితాలపై ఈ మేరకు మీడియా సమావేశంలో స్పందించారు.

అనునిత్యం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించే ప్రజలు కూటమికి అండగా నిలిచారని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందనే నమ్మకం, విశ్వాసం ప్రజల్లో ఉందని అందుకే పట్టణ ప్రాంత స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతు లభించిందని చెప్పారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు.


రాజకీయాలా? ప్రజా సమస్యల పరిష్కారమా? అని నిర్ణయించుకోవాల్సి వస్తే తాను సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు సేవలందించే క్రమంలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వాటిని గుర్తించి సరిదిద్దుకుంటున్నామని, ప్రజలు మెచ్చే పాలన అందించడంతో పాటు వారి ఇబ్బందులను తొలగించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేశామని చంద్రబాబు తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టులను చేపడుతున్నామని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించామని గుర్తుచేశారు.

అమరావతి నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. గత పాలకులు రోడ్లను ధ్వంసం చేస్తే.. తమ ప్రభుత్వం తిరిగి రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తోందని వివరించారు. రాష్ట్రంలో అన్ని సమస్యలూ పరిష్కారమైపోయాయని తాము చెప్పడం లేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గత పాలకుల నుంచి వారసత్వంగా వచ్చిన అనేక సమస్యలు ఇంకా



ఉన్నాయని, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. రాజకీయ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వం ప్రజలందరికీ సేవలు అందిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు.

గుడ్ పాలిటిక్స్.. గుడ్ గవర్నెన్స్.. ఇదే తన విధానమని చెప్పారు. ప్రజలకు మంచి చేస్తే.. ప్రజలే తమకు అండగా నిలుస్తారనేది తన నమ్మకం అన్నారు. ఇదే విధంగా కూటమిని ప్రజలు ఆశీర్వదించాలని, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

రాష్ట్రాల ఎస్‌అండ్‌టీ స్కోర్‌బోర్డులో ఇన్నోవేషన్ సూచికలు

గ్లోబల్, ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్‌లకు చోటివ్వాలి

డాక్టర్ హెచ్. పురుషోత్తం

అమరావతి, మహానాడు:

రాష్ట్రాల్లో సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణల రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్‌అండ్‌టీ) స్కోర్‌బోర్డులో గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జీఐఐ), ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ పనితీరు సూచికలను చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ హెచ్. పురుషోత్తం సూచించారు. దీనివల్ల రాష్ట్రాల ఆవిష్కరణ సామర్థ్యాన్ని సమగ్రంగా అంచనా వేయడంతోపాటు వాటి పనితీరును పోల్చి విశ్లేషించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.

న్యూఢిల్లీలో నీతి ఆయోగ్ నిర్వహించిన ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ స్కోర్‌బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ) కార్యకలాపాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులు కేటాయించాలని అభిప్రాయపడ్డారు. కేంద్రం రాష్ట్రాలకు సైన్స్ అండ్ టెక్నాలజీ బడ్జెట్ కింద అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వార్షిక బడ్జెట్లలో పరిశోధనలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

పరిశోధనా సంస్థలను బలోపేతం చేయడం, పరిశ్రమలు–విద్యాసంస్థల మధ్య సమన్వయం పెంచడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం అవసరమని పురుషోత్తం అన్నారు. పరిశోధనల్లో సాధించిన ఫలితాలను ఆచరణాత్మక అనువర్తనాలుగా మార్చినప్పుడే సాంకేతిక అభివృద్ధికి



మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ లహిరి, సభ్యుడు ప్రొఫెసర్ అభయ్ కరందికర్, సీనియర్ సలహాదారు ప్రొఫెసర్ వివేక్ కుమార్ సింగ్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ ఉమేష్ వి. వాఘ్మారే, భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ టి. శ్రీనివాస కుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు. నీతి ఆయోగ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పురుషోత్తం అభినందించారు. పరిశోధన, ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

మున్సిపల్ తీర్పు మరింత బాధ్యతను పెంచింది

- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్

అమరావతి, మహానాడు:

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును కేవలం గెలుపుగా కాకుండా, తమపై ఉంచిన మరింత పెద్ద బాధ్యతగా భావిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. రెండున్నరేళ్లుగా ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనకు ప్రజలు అందించిన ఆశీర్వాదంగా ఈ తీర్పును స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా చేసిన కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మున్సిపల్ ఎన్నికలు ముగిశాయని, ఇక అందరి దృష్టి ప్రజాసేవపైనే ఉండాలని లోకేశ్ సూచించారు. గెలిచిన ప్రతి ప్రజాప్రతినిధి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సేవలందించాలని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ముందున్న అసలైన బాధ్యత అని స్పష్టం చేశారు.

ఈ తీర్పు మరింత వినయంతో, మరింత బాధ్యతతో పనిచేయాలనే సంకల్పాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా



మరింత అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రజాసేవ, రాష్ట్ర ప్రగతి ప్రజాప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని నారా లోకేశ్ వెల్లడించారు.

జగన్ అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పారు

ఎన్నికల ఫలితాలతోనైనా జగన్ తన తీరు మార్చుకోవాలి

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

మదనపల్లె, మహానాడు: మదనపల్లె మున్సిపల్ చైర్మన్‌గా కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థి గుండ్లపల్లి శ్రీరామ్ కుమార్ (చినబాబు) ఘన విజయం సాధించిన సందర్భంగా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయనకు విజయం ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మదనపల్లె కౌంటింగ్ కేంద్రంలో శ్రీరామ్ కుమార్‌తో పాటు కూటమి తరఫున విజయం సాధించిన కౌన్సిలర్లను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జగన్ అహంకారానికి, వైసీపీ అరాచక రాజకీయాలకు ప్రజలు మరోసారి బుద్ధి చెప్పారని అన్నారు.



అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, ప్రతిపక్షంలోకి వచ్చాక ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం వైసీపీ నేతల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మంత్రి విమర్శించారు. బెదిరింపులు, దాడులు, రాజకీయ కక్షలతో ప్రజల మనసులను గెలవలేరని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలంటే అభివృద్ధి చేసి చూపించాలని హితవు పలికారు. అరాచక రాజకీయాలకు చిరునామాగా మారిన వైసీపీకి ప్రజలు మరోసారి గట్టి గుణపాఠం చెప్పారని అన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో కూటమికి లభించిన ప్రజా మద్దతు రానున్న పరిషత్, సర్పంచ్ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లె చైర్మన్‌గా విజయం సాధించిన గుండ్లపల్లి శ్రీరామ్ కుమార్‌తో పాటు కూటమి తరఫున గెలుపొందిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

జగన్ విధ్వంసానికి ఓటుతో సమాధానం

- స్థానిక ఎన్నికల్లో 90 శాతానికి పైగా స్థానాల్లో ఎన్డీయే కూటమి విజయం
- సంక్షేమం, అభివృద్ధికి ప్రజల ఆమోదమే ఈ ఘన విజయానికి కారణం
- కేంద్రమంత్రి పెమ్మసాని

మంగళగిరి, మహానాడు:

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందించిన స్వచ్ఛమైన సేవ, సంక్షేమం, అభివృద్ధే ఈ విజయానికి బలమైన పునాది అని స్పష్టం చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి, మద్దతుకు ఎన్నికల ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు.

మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వంపై ప్రజలకున్న అచంచల విశ్వాసానికి ప్రతీకగా నిలిచాయని అన్నారు. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలన్న స్పష్టమైన అభివృద్ధి ప్రణాళికతో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కలసికట్టుగా చేస్తున్న నిరంతర కృషికి ప్రజలిచ్చిన అద్భుతమైన ఆశీర్వాదమిదని పేర్కొన్నారు.

సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు చేపట్టిన భారీ పనులు ప్రజల కళ్లముందే కనిపిస్తున్నాయని పెమ్మసాని అన్నారు. అమరావతిని ఏకైక రాజధానిగా ప్రపంచస్థాయిలో నిర్మిస్తున్న తీరు, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్న వేగం, లక్షలాది నిరుద్యోగ యువత కలలను నిజం చేసేందుకు చేపట్టిన మెగా డీఎస్సీ ప్రజల్లో ఆశలు నింపాయన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఉత్తరాంధ్ర ప్రజల కలలకు రెక్కలు తొడుగుతూ, కోస్తా తీర ప్రాంత అభివృద్ధికి కొత్త బాటలు వేస్తూ, 'రాయలసీమ రైజింగ్' పేరుతో వెనుకబడిన ప్రాంతాలకు పారిశ్రామిక జవజీవాలు అందిస్తున్నామని తెలిపారు. యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రానికి తెస్తున్న భారీ పెట్టుబడులు, కల్పిస్తున్న లక్షలాది ఉద్యోగాలు యువతకు భరోసాగా నిలిచాయన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'డబుల్ ఇంజిన్' సమన్వయం, నాయకుల సమిష్టి బాధ్యత, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న తీరే ఈ చారిత్రాత్మక విజయానికి కారణమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసంతో ఇంతటి భారీ విజయాన్ని అందించిన ప్రతి ఓటరుకు, క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

2019లో అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడాదిన్నర కాలంలోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించారని తెలిపారు. ఆ ఎన్నికల్లో ప్రత్యర్థులను తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. పోటీకి సిద్ధపడిన వారిపై తప్పుడు గంజాయి కేసులు, 307 హత్యాయత్నం కేసులు పెట్టి రిమాండ్‌కు పంపుతామని బెదిరించారని విమర్శించారు. పేదలకు పింఛన్లు ఆపేస్తామని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు చేస్తామని ఒత్తిళ్లు తెచ్చి నామినేషన్లు ఉపసంహరింపజేశారని అన్నారు. పులివెందుల, పుంగనూరు, మాచర్ల, పిడుగురాళ్ల, రాయచోటి వంటి నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి కనీసం ఒక్క నామినేషన్ కూడా వేయనీయకుండా అడ్డుకున్న దుస్థితి నాడు ఉండేదని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 1,44,000 స్థానాల్లో (పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ వార్డులు కలిపి) ఏకంగా 50,000 స్థానాలను బెదిరించి, బలవంతంగా ఏకగ్రీవం చేసుకున్నారని ఆరోపించారు. అంటే దాదాపు 35 శాతం స్థానాల్లో పోటీకి అవకాశం లేకుండా, నామినేషన్లు కూడా వేయనీయకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు ప్రతి ప్రాంతంలో అత్యంత శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ అరాచకాలపై ప్రజల్లో ఉన్న ఆగ్రహం కారణంగా అక్కడక్కడా ఒకటి రెండు చిన్న సంఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. వైసీపీ నాయకులు ఆసక్తి చూపని చోట నామినేషన్లు వేయలేదే తప్ప, ఎక్కడా ఎవరినీ అడ్డుకోలేదన్నారు. ఇప్పటివరకు ఫలితాలు వెల్లడైన 92 మున్సిపాలిటీల్లో 88 చోట్ల కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించారని, అంటే 90 శాతానికి పైగా



స్థానాల్లో ప్రజలు కూటమికి జై కొట్టారని వివరించారు. ఎన్నికల షెడ్యూల్ వేగంగా రావడం, సమయం తక్కువగా ఉండటం వల్ల 5 నుంచి 10 శాతం స్థానాల్లో సర్దుబాటు సమస్యలు వచ్చాయని, లేదంటే 97 నుంచి 98 శాతం స్థానాలను క్లీన్‌స్వీప్ చేసే పరిస్థితి స్పష్టంగా ఉండేదని అన్నారు.

ఎన్నికల నిర్వహణ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన చిత్తశుద్ధిని తాను ప్రత్యక్షంగా చూశానని పెమ్మసాని తెలిపారు. ప్రతిరోజూ మూడు, నాలుగు కాన్ఫరెన్స్ కాల్స్‌లో మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారని చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాల వల్లే ప్రజలు వారిని 11 సీట్లకు పరిమితం చేశారని, మనం కూడా అలాగే వ్యవహరిస్తే వారికీ మనకూ తేడా ఏముంటుందని చంద్రబాబు ప్రశ్నించారని వివరించారు. ఎక్కడా ఎలాంటి గొడవలు జరగకూడదని, సంపూర్ణ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలని సూచిస్తూ, కార్యకర్తలు ఎంత భావోద్వేగంలో ఉన్నా వారిని శాంతింపజేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూశారని పేర్కొన్నారు.

2026లో జరిగిన ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికలు కూడా పూర్తిగా బ్యాలెట్ పేపర్లతోనే జరిగాయని, ఇక్కడా 90 శాతానికి పైగా స్థానాల్లో కూటమి అభ్యర్థులనే ప్రజలు గెలిపించారని పేర్కొన్నారు. ఈవీఎంలను నిందించి, బ్యాలెట్ కావాలని కోరిన వైసీపీకి.. బ్యాలెట్ పెట్టినా ప్రజలు గట్టి తిరస్కారం తెలిపారని వ్యాఖ్యానించారు. ఇక వైసీపీ మార్చాల్సింది మిషన్లను కాదని, ప్రజల్లో తమపై ఉన్న తీవ్ర వ్యతిరేకతను గుర్తించాలని అన్నారు. ఓటమికి కారణం ఈవీఎంలు కాదని, ప్రజల నిర్ద్వంద్వ తిరస్కరణేనని స్పష్టం చేశారు.

కూటమి విజయం కోసం కార్యకర్తలు, నాయకులు ఎన్నో త్యాగాలు చేసి అభ్యర్థులను గెలిపించారని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ భారీగా ఓటింగ్ నమోదయ్యేలా శ్రమించాలని సూచించారు. ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొంటే ఎక్కడెక్కడ లోటుపాట్లు ఉన్నాయో తెలుసుకుని, వాటిని సరిదిద్దుకుని ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

ప్రజలు అరాచకం, రౌడీయిజం లేని సుస్థిర పాలనను, కుటుంబాలు బాగుండేలా ఉద్యోగాల కల్పనను కోరుకుంటున్నారని పెమ్మసాని అన్నారు. బూతులు తిడుతూ, విద్వేషాలు పెంచుతూ, మాజీ ముఖ్యమంత్రి అయి ఉండి 'చొక్కా మడత పెడతాం' అంటే ప్రజలు హర్షించరని వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకత్వం ఈ విషయాన్ని తెలుసుకుని మారాలని సూచించారు.

గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడం వల్ల దాదాపు 92 కేంద్ర ప్రాయోజిత పథకాలు నిలిచిపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటన్నింటినీ మళ్లీ గాడిలో పెట్టామని చెప్పారు. అమరావతి నిర్మాణం, రైల్వే జోన్, పోలవరం పనులు, హైవేలు, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, భోగాపురం విమానాశ్రయం పనులు కేంద్ర నిధులతో వేగంగా సాగుతున్నాయని వివరించారు.

డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా వాణిజ్యపరంగా లాభదాయకం కాని సుమారు 1,000 మారుమూల గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ ద్వారా 4జీ మొబైల్ టవర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు రూ.2,000 కోట్ల వ్యయంతో 'భారత్ నెట్' ఆప్టికల్ ఫైబర్ టెండర్లు పూర్తయ్యాయని చెప్పారు. త్వరలోనే ప్రతి గ్రామానికీ కేబుల్ నెట్‌వర్క్ అనుసంధానమై, దేశంలోనే పూర్తిస్థాయి డిజిటల్ కనెక్టివిటీ సాధించిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవబోతోందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

నిడదవోలులో కూటమికి ఘన విజయం

కూటమిపై చెక్కుచెదరని నమ్మకానికి నిదర్శనమిది

మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు, మహానాడు:

నిడదవోలు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను సాధారణ ఎన్నికలను మించిన ఘనవిజయంతో ఆశీర్వదించిన రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి నిడదవోలు పట్టణ ప్రజలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కూటమిపై ప్రజలకు ఉన్న చెక్కుచెదరని నమ్మకానికి ఈ విజయం నిదర్శనమని అన్నారు. గత రెండున్నరేళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి, సమర్థవంతమైన పాలనకు ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పుగా అభివర్ణించారు.

మున్సిపల్ ఎన్నికల్లో 28 స్థానాల భారీ విజయం అందించిన నిడదవోలు పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొని సత్ఫలితాలకు కారణమైన టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావుకు, బీజేపీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. నిడదవోలు పట్టణంలో మొత్తం 32



వార్డులకు గాను 28 స్థానాల్లో కూటమి విజయం సాధించడం అభినందనీయమన్నారు. జనసేన 14, టీడీపీ 13, బీజేపీ ఒక స్థానంలో భారీ మెజార్టీతో గెలుపొందాయని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక నుంచి విజయం వరకు ఎలాంటి అడ్డంకులు లేకుండా జనసేన, టీడీపీ, బీజేపీ నాయకత్వాలు చక్కని సమన్వయంతో పనిచేశాయని పేర్కొన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, బీజేపీ నాయకత్వం, తాను కలిసి రూపొందించిన వ్యూహం మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు.

శభాష్ ధైర్యలక్ష్మి.. రాప్తాడు బాలికకు ప్రభుత్వం అండ

రాప్తాడు, మహానాడు:

కళ్లముందే ఓ ఉన్మాది రంపంతో దాడి చేస్తున్నా భయపడలేదు. తన ప్రాణాలకే ప్రమాదమని తెలిసినా వెనుకడుగు వేయలేదు. అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న లక్ష్మి చూపిన ధైర్యసాహసాలపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రేమను నిరాకరించిందనే కక్షతో పదో తరగతి విద్యార్థిని గోపికపై ఆమె సమీప బంధువైన హేమంత్ ఎలక్ట్రిక్ రంపంతో దాడికి దిగిన సమయంలో.. మిగిలిన విద్యార్థులంతా భయంతో పరుగులు తీయగా, లక్ష్మి మాత్రం ప్రాణాలకు తెగించి స్నేహితురాలికి అడ్డంగా నిలిచింది.



ఉన్మాది రంపంతో నరకడానికి ప్రయత్నించిన సమయంలో లక్ష్మి ఏమాత్రం వెనుకాడకుండా అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ పవర్ కట్టర్‌తో జరిగిన దాడిలో ఆమె కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం అనంతపురం సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న లక్ష్మి సమయస్ఫూర్తిని, సాహసాన్ని ప్రతి ఒక్కరూ కొనియాడుతున్నారు. ఆమె చూపిన అసాధారణ ధైర్యానికి గుర్తింపుగా జాతీయ సాహస బాలిక అవార్డుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్మి పేరును సిఫారసు చేసింది.

సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఈ బాలిక కుటుంబం మాత్రం కటిక పేదరికంలో మగ్గుతోంది. రోజువారీ కూలీలైన తల్లి రమాదేవి ప్రైవేట్ కళాశాలలో స్వీపర్‌గా పనిచేస్తుండగా, తండ్రి నాగరాజు భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్నారు. వీరికి లక్ష్మితో పాటు మరో ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారిలో లక్ష్మి ఇద్దరు చెల్లెళ్లు పుట్టుకతోనే దివ్యాంగులు కావడంతో ఆ కుటుంబం మరిన్ని కష్టాలను ఎదుర్కొంటోంది. తల్లిదండ్రుల కొద్దిపాటి సంపాదన పిల్లల చదువులు, పోషణకు సరిపోవడం లేదు.

ఇంట్లో ఉన్న 70 ఏళ్ల వృద్ధురాలు.. లక్ష్మి నానమ్మ.. కాళ్లు పనిచేయక మంచానికే పరిమితమయ్యారు. ఆమెకు కనీసం మందులు కొనడానికి కూడా డబ్బులు లేక కుటుంబం నిత్యం అవస్థలు పడుతోంది. లక్ష్మి నివాసముంటున్న ఇల్లు సైతం శిథిలావస్థలో ఉంది. ప్రాణాలను పణంగా పెట్టి స్నేహితురాలి ప్రాణాలను కాపాడిన ధైర్యవంతురాలి కుటుంబం ఇన్ని కష్టాల్లో ఉందన్న విషయం పలువురిని కలచివేస్తోంది.

డిజిటల్ న్యూస్ పేపర్
www.mahanadumedia.com
బుధవారం నవంబర్ 04, 2026

జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media



www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
మహానాడు®
Mahanaadu Media
4
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం నవంబర్ 04, 2026

ఇన్‌పుట్ సబ్సిడీ - బీమాతో పెట్టుబడికి రక్షణ

పంటల బీమాపై రైతన్నలకు అవగాహన కార్యక్రమాలు

అన్నదాతలు ముందుకొచ్చేలా వ్యవసాయ శాఖ చొరవ చూపాలి

అధికారులతో టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, మహానాడు:


భవిష్యత్ లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏ ఒక్క రైతు, కౌలుదారు నష్టపోకుండా బీమా రక్షణ కవచంలా నిలిచేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. పంటల బీమాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలన్నారు. పంటల బీమాపై వ్యవసాయ శాఖ అధికారులతో సచివాలయం నుంచి మంగళవారం ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'ఈ సీజన్‌లో అర్నబ్, మురను తుఫాన్లు వెంటవెంటనే ప్రభావం చూపినప్పటికీ ఎదుర్కొనేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టాం.

అయితే వ్యవసాయరంగానికి ఈ తుఫాన్ల వల్ల ఎక్కువ నష్టం వాటిల్లింది. ఈ ఏడాది ఖరీఫ్‌కు సంబంధించి 22 రకాల పంటలను బీమాకు నోటిఫై చేశాం. ఇందులో 15 పంటలకు దిగుబడి ఆధారిత బీమా, మరో 7 పంటలకు వాతావరణ ఆధారిత బీమా అమలు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా తీసుకున్న చర్యల ఫలితంగా పంటల బీమాలో రైతుల నమోదు గణనీయంగా పెరిగింది. పంటల బీమా కల్పించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉంది. ఈసారి 17.07 లక్షల మంది రైతులు సాగు చేసిన పంటలకు బీమా కల్పించాం. బీమా చేయించిన మొత్తం విస్తీర్ణంలో వరి, కందులు, వేరుశనగ, పత్తి, మిరప, మొక్కజొన్న పంటల వాటా 90 శాతంగా ఉంది.

వరి పంట సాగు విస్తీర్ణంలో అధిక భాగం తుపాను ప్రభావిత 16 జిల్లాల్లోనే ఉంది. క్లస్టర్ల వారీగా వివిధ బీమా కంపెనీలకు పంటల బీమా బాధ్యతలను అప్పగిస్తున్నాం. పంటల దిగుబడి ఆధారంగా బీమా పరిహారం నిర్ణయించే విధానాన్ని ఏర్పాటు చేస్తున్నాం. తుఫాన్ల సమయంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ రెండూ అందితే రైతుకు పెట్టుబడి తిరిగి రావడంతో పాటు, ఆర్థిక భద్రత కలుగుతుంది. బీమా ప్రీమియం చెల్లించిన వారికి పరిహారం అందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఏ ఒక్కరికీ నష్టం జరగకూడదు. బీమా కంపెనీలు కూడా పారదర్శకంగా, నిజాయితీగా పనిచేయాలి.' అని సీఎం అన్నారు.

నెలాఖరు కల్లా సీసీఈఓల ఏర్పాటు

'పంటల బీమా అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. మొత్తం 30,286 సీసీఈ లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వీటిని నవంబర్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలి. రాష్ట్రంలో రెండేళ్లకోసారి, కొన్నిసార్లు ఐదేళ్లకోసారి తుఫాన్లు సంభవిస్తున్నాయి. వీటి కారణంగా రైతులు పెట్టిన పెట్టుబడిని కూడా తిరిగి పొందలేకపోతున్నారు.



రైతులకు పెట్టుబడి తిరిగి వచ్చేలా భరోసా కల్పిస్తే నష్టాల నుంచి బయటపడగలుగుతారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను సమన్వయం చేస్తే రైతులకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుంది. రైతుల్లో పంటల బీమాపై అవగాహన, ఆమోదం కల్పించగలిగితే వారు బీమా ప్రీమియం చెల్లించేందుకు ముందుకొస్తారు. తద్వారా వారికి ఆర్థిక భద్రత కలుగుతుంది. ఈ నెలలోనే అన్ని అవగాహన కార్యక్రమాలను పూర్తి చేయాలి. అన్నదాత సుఖీభవ పథకం కింద ఇస్తున్న రూ.20,000 ఎంతలా ఉపయోగపడుతుందో... బీమా కూడా రైతును ఆదుకోవడంలో దోహద పడుతుంది.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

అగ్రి యాప్‌తో విస్తృత ప్రయోజనాలు

'రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులు ఉంటే.. 20 లక్షల మంది అగ్రి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. 10 లక్షల మంది నిత్యం వినియోగిస్తున్నారు. యాప్ ద్వారా అన్నిరకాల సేవలు అందుతున్నాయి. దీనిని మరింత వినియోగించుకోవాలి. యాప్ ఆధారంగానే పంటల రుణాలు అందించే విధానం ఉండాలి. పంట నష్టానికి సంబంధించిన వివరాలన్నింటినీ అగ్రి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. వ్యవసాయ అధికారులపై గురుతర బాధ్యత ఉంది. ఎన్నికలు ఉన్నప్పటికీ రైతులకు సంబంధించిన ఈ పనులపైనే దృష్టి సారిస్తున్నాం. నమ్ముకున్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు అద్భుతంగా పనిచేస్తున్నారు...వారిని అభినందిస్తున్నాను. బీమా విషయంలోనూ సమర్థత చాటుకోవాలి.' అని సీఎం సూచించారు.

ఢిల్లీల కుస్తీ.. గల్లీల దోస్తీ!

- **కరువుతో తెలంగాణ తల్లడిల్లుతుంటే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ డ్రామాలు**
- **ఎల్‌నినో, కరువు సహాయంపై అమిత్ షా ఎందుకు నోరు విప్పలేదు?**
- **ఆర్ఆర్ టాక్స్ నిజమైతే సీబీఐ, ఈడీ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు?**
- **ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్**

హైదరాబాద్, మహానాడు: తెలంగాణ రాష్ట్రం తీవ్ర కరువు పరిస్థితులతో అల్లాడుతోందని, భూగర్భ జలాలు పడిపోవడంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ రాజకీయ విన్యాసాలు చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు.

మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన, ఆర్ఆర్ టాక్స్ ఆరోపణలు, పోలీసుల తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున పలు డిమాండ్లు చేశారు.

ఒకవైపు తెలంగాణలో పొలాలు ఎండిపోతుంటే, మరోవైపు 750 టీఎంసీల గోదావరి జలాలు, 250 టీఎంసీల కృష్ణా జలాలు.. మొత్తం 1,000 టీఎంసీల నీరు ఆంధ్రాకు తరలిపోతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటోందని ఆరోపించారు. కన్నెపల్లి వద్ద కేవలం రూ.10 కోట్లతో రబ్బర్ డ్యామ్ నిర్మిస్తే రెండు టీఎంసీల నీటిని కాపాడుకోవచ్చని, కానీ ఆ ఆలోచన కూడా ప్రభుత్వానికి లేదని అన్నారు.

కరువు సహాయానికి సంబంధించిన ఫైలు హోంశాఖ, వ్యవసాయ శాఖ పరిధిలోనే ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ



రూ.20,000 కోట్ల సహాయం కోరితే, కేంద్రం నుంచి కనీసం రూపాయి అయినా ఇస్తామని అమిత్ షా ప్రకటించారా? అని ప్రశ్నించారు.

అమిత్ షా, మోదీలు 'ఆర్ఆర్ టాక్స్' పేరుతో ఆరోపణలు చేయడం తప్ప, తమ చేతిలో ఉన్న సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలతో విచారణ ఎందుకు జరిపించడం లేదని నిలదీశారు. ఢిల్లీకి చార్టర్డ్ విమానాల్లో సంచులు వెళు[illegible]న్నాయని ఆరోపణలు వస్తుంటే చూస్తూ ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. ఇదంతా 'గల్లీల కుస్తీ.. ఢిల్లీల దోస్తీ' కాకపోతే మరేమిటని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకులు ధర్నాలు, పాదయాత్రలు చేస్తే అనుమతులు ఇచ్చే పోలీసులు, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు ప్రజల పక్షాన పబ్లిక్ హియరింగ్‌లలో పాల్గొనేందుకు వెళ్తుంటే గొర్రెలు, మేకలను లాక్కెళ్లినట్లు తీసుకెళ్లి ముందస్తు అరెస్టులు చేస్తున్నారని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు.

తెలంగాణలో అమలవుతున్నది 'అనుముల రాజ్యాంగమా?' లేక 'అంబేద్కర్ రాజ్యాంగమా?' అని డీజీపీ ఆనంద్‌ను ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 19 అందరికీ సమానంగా వర్తిస్తాయని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాత్కాలికమని, పోలీసులు రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయాలని అన్నారు.

ఎన్ని అరెస్టులు చేసినా, ఎన్ని ఇళ్లలో బంధించినా తెలంగాణ రైతుల కోసం, తెలంగాణ ప్రజల అభ్యుదయం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి, తొట్ల స్వామి యాదవ్, కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

నేడు బ్యాలెట్‌నూ తప్పుబడతావా జగన్?

నాడు ఈవీఎంలను తప్పుబట్టావు..

పులివెందుల ఫలితాలపై ఏం చెబుతావు?

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, మహానాడు: నాడు ఈవీఎంలపై నిందలు వేసి బ్యాలెట్ విధానాన్ని కోరిన జగన్‌మోహన్‌రెడ్డి, నేడు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి విజయం సాధించడంతో ఎన్నికల నిర్వహణను తప్పుబట్టడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 93 శాతం విజయాన్ని నమోదు చేయగా, నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం విజయం సాధించడం జగన్‌కు మింగుడుపడటం లేదని ఆరోపించారు. అందుకే కూటమి ప్రభుత్వంపై దిగజారుడు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

2019లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలు గెలిచినప్పుడు ఈవీఎంలపై రాని అనుమానాలు, 2024లో కూటమి 164 స్థానాలు గెలవగానే ఎందుకు వచ్చాయని అచ్చెన్నాయుడు నిలదీశారు. ఈవీఎంలపై సందేహాలు వ్యక్తం చేసిన జగన్, ఇప్పుడు బ్యాలెట్ ఎన్నికల్లోనూ అక్రమాలు



జరిగాయంటూ ఎన్నికల సంఘం, పోలీసులపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. ఓటమికి కారణాలను విశ్లేషించుకోకుండా ఎన్నికల వ్యవస్థలను తప్పుబట్టడం మానుకోవాలని హితవు పలికారు.

నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ఎన్నికలను హైజాక్ చేశారంటున్న జగన్, తన వ్యాఖ్యలకు ఆధారాలు బయటపెట్టాలని మంత్రి సవాల్ చేశారు. నామినేషన్లను ఎవరు అడ్డుకున్నారు? పోలింగ్ ఏజెంట్లను ఎక్కడ బయటకు పంపించారు? ఓటింగ్ శాతాన్ని ఏ కేంద్రంలో మార్చారు? కౌంటింగ్‌లో ఎక్కడ అక్రమాలు జరిగాయి? అంటూ సూటిగా ప్రశ్నించారు. నిర్దిష్ట ఆధారాలుంటే ఎన్నికల సంఘానికి సమర్పించి విచారణ కోరాలని, ఆధారాలు లేకుండా వ్యవస్థలపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు.

జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనూ కూటమి విజయం సాధించడంపై మంత్రి స్పందిస్తూ.. ఈ ఫలితాలు జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉండి చొక్కా మడతపెట్టి 'ఎవరొస్తారో రండి' అంటూ మాట్లాడటం ద్వారా ప్రజలకు ఏం సంకేతాలు ఇచ్చారని ప్రశ్నించారు.

రేవంత్‌ది 'బ్రెయిన్ చోరీ'.. రాహుల్ గాంధీది 'నామ్ చోరీ'

దేశాన్ని దోచుకునేందుకు ఇద్దరు దొంగల కుట్ర

తెలంగాణలో రైతులు అల్లాడుతుంటే ఢిల్లీలో ఓట్ చోరీ పేరుతో రేవంత్ నాటకాలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

నిర్మల్, మహానాడు: దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ మహాపాదయాత్ర విజయవంతమైంది. శాంతినగర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు, ప్రజలు పాల్గొని కదం తొక్కారు.

పాదయాత్ర సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయానికి సాగునీరు, విద్యుత్ అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్న దుస్థితిని ముఖ్యమంత్రి కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులు అల్లాడుతుంటే ఢిల్లీకి వెళ్లి 'ఓట్ చోరీ' అంటూ అసత్య ప్రచారాలు, రాజకీయ నాటకాలు చేస్తున్నారని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నట్లు అది 'ఓట్ చోరీ' కాదని, అసలు ఆయన బ్రెయినే చోరీ అయిందని ఎద్దేవా చేశారు. అటు గాంధీ పేరును దొంగిలించి రాహుల్ గాంధీ 'నామ్ చోరీ'కి పాల్పడ్డారని విమర్శించారు. ఈ ఇద్దరు దొంగలు కలిసి దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏకంగా రూ.12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసి అవినీతికి మారుపేరుగా నిలిచిందని రాంచందర్ రావు ఆరోపించారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఒక్క అవినీతి మచ్చ కూడా లేకుండా నీతివంతమైన, దేశభక్తితో కూడిన స్వచ్ఛమైన పాలన అందిస్తోందని



పేర్కొన్నారు. నీతివంతమైన మోదీ ప్రభుత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచి కూల్చేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఆ కుట్రలను ప్రజాక్షేత్రంలో కలిసికట్టుగా తిప్పికొడుతూ ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు. గ్రామగ్రామానా బీజేపీని మరింత పటిష్టం చేయాలని సూచించారు. భవిష్యత్తులో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు.

ఈ మహాపాదయాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర సహ ఇన్‌చార్జి రేఖా శర్మ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, జి. నగేష్, ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, రాకేష్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బాబు, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ సహా పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





మానవ హక్కుల కోసం పరితపించిన జస్టిస్ చంద్రయ్య

నిరుపేద కుటుంబం నుంచి

ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి స్థాయికి ఎదిగారు

సంతాప సభలో నివాళులర్పించిన

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్

అమరావతి, మహానాడు: మానవ హక్కుల కోసం పరితపించిన వ్యక్తి జస్టిస్ జి. చంద్రయ్య అని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ అన్నారు. జస్టిస్ జి. చంద్రయ్య సంతాప సభను మంగళవారం హైకోర్టు మొదటి కోర్టు హాలులో నిర్వహించారు. తొలుత ఆయన మృతికి సంతాప సూచకంగా ఫుల్ కోర్టు ఒక నిమిషం మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించింది. జస్టిస్ చంద్రయ్య కుటుంబ సభ్యులు కూడా కోర్టు హాలులో నిర్వహించిన సంతాప సభలో వర్చువల్‌గా పాల్గొనేందుకు అవకాశం కల్పించారు.

ఈ సందర్భంగా జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ.. జస్టిస్ చంద్రయ్య తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా తిమ్మాపూర్‌లో జన్మించారని తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యను తిమ్మాపూర్, తపాలపూర్‌లో పూర్తిచేశారని వివరించారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటర్, డిగ్రీ చదివి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యను అభ్యసించారని గుర్తుచేశారు.

1980లో హైకోర్టు న్యాయవాదిగా నమోదు చేసుకున్న జస్టిస్ చంద్రయ్య.. ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా రెండు పర్యాయాలు సేవలందించారని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. 2005లో ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తొలి ఛైర్మన్‌గా ఐదేళ్లపాటు పనిచేశారని వివరించారు.

జస్టిస్ చంద్రయ్య నెల్సన్ మండేలా అవార్డుతో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ నుంచి మరో అవార్డును అందుకున్నారని తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. సామాజిక అసమానతలు, మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలపై ఆయన అనేక చారిత్రక తీర్పులు వెలువరించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభునాథ్ మాట్లాడుతూ.. జస్టిస్ చంద్రయ్య న్యాయ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. ఆయన చూపిన బాట అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. లక్ష్మీనారాయణ, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు బాలాజీ, బార్ కౌన్సిల్ ప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం!

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్, మహానాడు: నిర్మల్‌లో నిర్వహించిన మహా పాదయాత్రలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్తాన్‌లోని కుట్రదారులకు, ఢిల్లీలోని గుంట నక్కలకు వినిపించేలా వందేమాతరం నినాదాలు మార్మోగాలని పిలుపునిచ్చారు. వర్షం పడుతుండటాన్ని శుభసూచకంగా అభివర్ణిస్తూ.. తెలంగాణలో రాబోయేది కాషాయ జెండా పాలనేనని స్పష్టం చేశారు. సునీల్ బన్సల్ ఇక్కడికి రావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో కాషాయ జెండా ఎగురవేసిన సునీల్ బన్సల్‌కు స్వాగతం పలికారు. మూడు కిలోమీటర్ల పాదయాత్రలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాల్గొన్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఢిల్లీలో నలుగురిని పోగేసుకొని కాంగ్రెస్ పార్టీ 'కాక్‌రోచ్ పార్టీ'గా మారి అరాచకాలు సృష్టిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ ఆరోపణలు చేస్తున్నారని, కానీ ఆయన చేస్తున్నది పేరు చోరీ రాజకీయాలని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ కుటుంబ చరిత్రను ప్రస్తావిస్తూ.. ఫిరంగి జహంగీర్ నుంచి రాజీవ్ గాంధీ, అక్కడి నుంచి రాహుల్ గాంధీ వరకు సాగిన కుటుంబ రాజకీయాలపై ప్రశ్నలు సంధించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ప్రశ్నిస్తూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రూ.4,000 పెన్షన్ ఇవ్వలేదని, యువతకు ఉద్యోగాలు కల్పించలేదని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదని, రైతులకు రైతు భరోసా అందించలేదని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తూ, వారి సమస్యలను పక్కనపెట్టి ఢిల్లీలో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

నరేంద్ర మోదీ కోట్లాది ప్రజల గుండెల్లోంచి పుట్టిన నాయకుడని, పది బొద్దింకలు ఆయనను ఏమీ చేయలేవని ధీమా వ్యక్తం చేశారు. ఓటు చోరీ అంటూ ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ ఇప్పటివరకు ఎన్ని ఓట్లు తొలగించబడ్డాయో ఆధారాలతో చెప్పగలరా అని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు, రోహింగ్యాల పేరుతో మూడు కోట్ల ఓట్ల కోసం కాంగ్రెస్ చేస్తున్న తపన, తాపత్రయం ఏమిటని నిలదీశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ బీజేపీ సహ ఇన్‌చార్జి, కర్ణాటక ఎమ్మెల్యే అభయ్



పాటిల్, తెలంగాణ బీజేపీ సహ ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేశ్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూజెండ్ల జడ్పీటీసీ స్థానంలో కూటమి ఐక్యతకు బాటలు

రెబల్ అభ్యర్థి జడ్డా వెంకట్రావు పోటీ నుంచి విరమణ

నూజెండ్ల, మహానాడు:

నూజెండ్ల జడ్పీటీసీ స్థానానికి సంబంధించి కూటమిలో నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన ఆదేశాలు, కూటమి ఐక్యతను దృష్టిలో ఉంచుకుని రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచిన జడ్డా వెంకట్రావు పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో కూటమి జనసేన అభ్యర్థికి మార్గం సుగమమైంది.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న జడ్డా వెంకట్రావు కూటమి ప్రయోజనాలను, మిత్రధర్మాన్ని గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. వ్యక్తిగత రాజకీయ ఆకాంక్షల కంటే కూటమి ఐక్యత, ఉమ్మడి లక్ష్యాలే ముఖ్యమని భావించి వెంకట్రావు పోటీ నుంచి వైదొలగడం అభినందనీయమని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

జడ్డా వెంకట్రావు తీసుకున్న నిర్ణయం కూటమి రాజకీయాల్లో పరస్పర గౌరవానికి, మిత్రధర్మానికి ప్రతీకగా నిలుస్తుందని, ఆయన సహకారం కూటమి అభ్యర్థి విజయానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

నూజెండ్ల జడ్పీటీసీ స్థానంలో కూటమి ఐక్యతకు ప్రాధాన్యమిస్తూ



టీడీపీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం పట్ల టీడీపీ, జనసేన కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు®

Mahanaadu Media

5

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం నవంబర్ 04, 2026



కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కంఠమణి విజయలక్ష్మి 9638 మెజార్టీతో విజయం

కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన శ్రీమతి కంఠమణి విజయలక్ష్మికి ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేసిన అధికారులు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.



పెడన


పెడన కూటమి బలపరిచిన జనసేన మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థినీ బళ్ళ జ్ఞాన లింగ జోష్నా రాణి 4380 ఓట్ల మెజార్టీతో గెలుపు



నందిగామ మున్సిపల్ చైర్మన్‌గా 5662 ఓట్ల మెజారిటీతో శాఖమూరు వంశీధర్ గెలుపు..



విజయవాడ 69వ డివిజన్ నుండి టిడిపి రెబల్ అభ్యర్థి కాకొల్లు మహేంద్రనాథ్ (బాబీ) ఘన విజయం



ఒక లక్షా 19 వేలకు పైగా మెజార్టీ సాధించిన విశాఖ కూటమి అభ్యర్థి శ్రావణి



కదిరిలోటిడిపి చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భాను 905 ఓట్లతో వైసిపి అభ్యర్థి పర్వీన్‌పై ఘనవిజయం.



సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసిన తెలంగాణ జన సమితి నాయకులు.



వినుకొండ పట్టణంలోని నిర్మల స్కూల్ నందు ఏర్పాటు చేసిన మురుసు తుఫాన్ బాధితుల పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పరిశీలించారు. బాధితులకు స్వయంగా భోజనం వడ్డించి, అంటువ్యాధులు మరియు జ్వరాలు రాకుండా అవసరమైన మందులను పంపిణీ చేశారు.

ఎన్నికల విజయంతో బాధ్యత మరింత పెరిగింది

- మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, మహానాడు:

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో కూటమికి ఘన విజయం అందించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బందరు మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన విజయం తమపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం ప్రకటించారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో వన్‌సైడ్ వార్ అనేలా ప్రజలు తీర్పు ఇవ్వడం హర్షణీయమన్నారు.

మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం కూటమి నేతలు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ మెజారిటీతో గెలుపొందిన మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా దంపతులను మంత్రి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో తొలి మేయర్‌గా 32 వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.

60 సీట్లలో 49 స్థానాలను కూటమి గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అన్ని డివిజన్లలోనూ ప్రజలు భారీ విజయాన్ని అందించారని పేర్కొన్నారు. అదే సమయంలో వైసీపీ అభ్యర్థులు బొటాబొటీ మెజారిటీతో గెలుపొందారని వ్యాఖ్యానించారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు చూపిన ఆదరణ సంతోషాన్నిచ్చిందన్నారు.

ఈ విజయం తమపై మరింత బాధ్యతను పెంచిందని, మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలుపుతామని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో మహిళలు, యువతకు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చామని, వారిపై ప్రజలు చూపిన ఆదరణకు ఎప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు.



ఐదేళ్ల వైసీపీ పాలనను ప్రజలు చూశారని, అందుకే 2024 ఎన్నికల్లో ఘోరమైన ఫలితాలను ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో అంతకుమించిన ఫలితాలను చూపిస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలు ఆరోపణలు చేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర చురకలంటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, మోటమర్రి బాబాప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

జగన్ ను ప్రజలు మడతపెట్టేశారు

గెలుపొందిన చైర్మన్, కౌన్సెలర్లకు మంత్రి సవిత సత్కారం

పెనుకొండ/శ్రీసత్యసాయి మహానాడు:

పెనుకొండ మున్సిపాల్టీ సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అభివృద్ధికి పట్టం కడుతూ, కూటమి అభ్యర్థులకు ఓట్లేశారని, చొక్కా మడతపెడతానని బెదిరించిన జగన్ ను మడత పెట్టి పక్కన పడేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాబోయే పరిషత్ ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేయబోతున్నామని, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలని తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పెనుకొండ మున్సిపాల్టీలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు.

పెనుకొండ మున్సిపాల్టీలో 23 వార్డులతో పాటు చైర్మన్ అభ్యర్థిని ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం గెలుచుకుందని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు.

పెనుకొండ ప్రజల ఆదరాభిమానాలతో క్లీన్ స్వీప్ చేశామన్నారు. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ మున్సిపల్ ఎన్నికల మాదిరిగా క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు మంత్రి ధీమా వ్యక్తంచేశారు. పెనుకొండ నియోజక వర్గ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి





చేపట్టామన్ని, ప్రజలు అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తూ. పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేయాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి, వార్డు కౌన్సిలర్లతో ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మంత్రి సవిత పెనుకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తిని, వార్డు కౌన్సిలర్లను అభినందిస్తూ మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించాలి

గుంటూరు నగర అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, విజయం సాధించిన కార్పొరేటర్లకు పెమ్మసాని అభినందనలు

గుంటూరు, మహానాడు:

గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన మేయర్ అభ్యర్థితో పాటు కార్పొరేటర్ అభ్యర్థులకు అఖండ మెజారిటీ అందించి ఘన విజయాన్ని కట్టబెట్టిన నగర ప్రజలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తూ నగర అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని విజయం సాధించిన మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణతో పాటు కూటమి కార్పొరేటర్లకు సూచించారు.

అక్టోబర్ ఒకటో తేదీన జరిగిన స్థానిక ఎన్నికలకు సంబంధించిన ఫలితాలను ఎన్నికల అధికారులు మంగళవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన కూటమి అభ్యర్థులను పెమ్మసాని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన ఈ విజయాన్ని కేవలం రాజకీయ విజయంగా కాకుండా, నగర అభివృద్ధి కోసం తమకు అప్పగించిన బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేయాలని సూచించారు.

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

ఎన్నికల్లో ప్రజలు చూపించిన ఆదరణ, విశ్వాసం ఎంతో విలువైనవని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెమ్మసాని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సంక్షేమం, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నగరంలోని ప్రతి వార్డులో స్థానిక సమస్యలను గుర్తించి, వాటి



పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.

కార్పొరేటర్‌గా ఎన్నికైన ప్రతి ఒక్కరూ తమ వార్డులకే పరిమితం కాకుండా మొత్తం నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని హితవు పలికారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని పేర్కొన్నారు.



సమన్వయంతో ముందుకు సాగాలి

కూటమి తరఫున విజయం సాధించిన కార్పొరేటర్లందరూ పరస్పర సమన్వయంతో, ఐకమత్యంతో పనిచేయాలని పెమ్మసాని స్పష్టం చేశారు. వ్యక్తిగత అభిప్రాయాలు, రాజకీయ విభేదాలకు తావివ్వకుండా ప్రజా ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ నాయకత్వంలో కార్పొరేటర్లంతా సమష్టిగా పనిచేస్తూ, ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ నగర అభివృద్ధికి బలమైన పునాదులు వేయాలని ఆకాంక్షించారు.

గుంటూరు నగరాన్ని మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పెమ్మసాని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని తెలిపారు.

ప్రజలు అందించిన అఖండ విజయాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి, వారి నమ్మకాన్ని అభివృద్ధి రూపంలో తిరిగి అందించాలని, గుంటూరు నగర ప్రగతికి కూటమి కార్పొరేటర్లంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.



www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు

Mahanaadu Media

6

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం నవంబర్ 04, 2026

ఓటు హక్కుపై వేటు వేస్తే సహించం

ప్రజల ఓటుతో చెలగాటమాడే అధికారం ఎవరికీ లేదు

మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, మహానాడు:

ప్రజల ఓటు హక్కుకు గండికొట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన పౌరులను ప్రజాస్వామ్య ప్రక్రియకు దూరం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 'సర్' ప్రక్రియలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఘాటుగా స్పందించారు.

ప్రతి అర్హ పౌరుడి ఓటుకు రక్షణ కల్పించడం, ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం రాజ్యాంగబద్ధ బాధ్యత అని పేర్కొన్నారు. "సామాన్యుడి చేతిలో రాజ్యాంగం ఉంచిన అత్యంత శక్తిమంతమైన ఆయుధం ఓటు. అధికారాన్ని అప్పగించడానికీ, పాలకులను ప్రశ్నించడానికీ, అవసరమైతే వారిని మార్చడానికీ ప్రజలకు ఉన్న నిర్ణయాధికారం అందులోనే ఉంది. అటువంటి ఓటు హక్కుతో చెలగాటమాడే అధికారం ఎవరికీ లేదు. ప్రజల తీర్పుతో ఏర్పడే పాలనలో ప్రజలనే నిర్ణయ ప్రక్రియకు దూరం చేసే పరిస్థితి వస్తే ప్రజాస్వామ్య పునాదులే కదిలిపోతాయి" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

ఓటరు జాబితాలో ప్రతి పేరు వెనుక ఒక పౌరుడి రాజకీయ అస్తిత్వం, ఆత్మగౌరవం, దేశ భవిష్యత్తును నిర్ణయించాలన్న ఆకాంక్ష ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. అర్హుడైన వ్యక్తి పేరు అన్యాయంగా తొలగిపోతే దానిని సాధారణ పరిపాలనా పొరపాటుగా తీసిపారేయలేమన్నారు. ఒక పౌరుడి హక్కుకు జరిగిన అన్యాయంపై వ్యవస్థ వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.

"తప్పు వ్యవస్థలో జరిగితే దాని భారాన్ని పౌరుడి భుజాలపై మోపడం ఏమిటి? తన పేరు ఎందుకు తొలగిపోయిందో తెలుసుకోవడానికి ఓటరు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఎందుకు రావాలి? హక్కును కాపాడాల్సిన వ్యవస్థే అడ్డంకిగా మారితే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?" అని ప్రశ్నించారు.

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అమలుపై తలెత్తిన ఆరోపణలకు స్పష్టమైన సమాధానాలు రావాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. తొలగించిన ప్రతి పేరుకు కారణం తెలియజేయాలని, సంబంధిత పౌరుడికి సమాచారం అందించాలని, తన వాదన వినిపించుకునేందుకు తగిన అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. పొరపాటుగా తొలగిపోయిన అర్హుల పేర్లను సత్వరం పునరుద్ధరించే సమర్థమైన వ్యవస్థ ఉండాలని కోరారు.

అక్టోబర్ 12న ఢిల్లీలో సుప్రీంకోర్టు దిశగా సాగిన పాదయాత్రలో రాహుల్ గాంధీతో పాటు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్ తదితర ప్రతిపక్ష నేతలు, పెద్ద సంఖ్యలో మద్దతుదారులు పాల్గొన్నారని గుర్తుచేశారు. ఓటరు జాబితాల సవరణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సంబంధిత అంశాలు న్యాయస్థాన పరిశీలనలో ఉన్నాయని, వాటి నిజానిజాలు సమగ్రంగా తేలాల్సి ఉందన్నారు.

అక్టోబర్ 31న లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అధ్యక్షతన జరిగిన ప్రతీకాత్మక 'ప్రజా అభిశంసన' కార్యక్రమం ఎన్నికల జవాబుదారీతనంపై ప్రతిపక్షాల ఉమ్మడి నిరసనను వ్యక్తం చేసిందని మంత్రి పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై ఆరు ఆరోపణలను పేర్కొంటూ మల్లికార్జున ఖర్గే ప్రవేశపెట్టిన తీర్మానానికి రాహుల్ గాంధీతో పాటు కూటమి నేతలు మద్దతు తెలిపారని వివరించారు. ఆ కార్యక్రమాన్ని ప్రతీకాత్మక రాజకీయ నిరసనగా నిర్వహించారని స్పష్టం చేశారు.

నవంబర్ 1న రామ్‌లీలా మైదాన్ దిశగా సాగిన ప్రదర్శన, అనంతరం జరిగిన సభ ఓటు హక్కు పరిరక్షణపై ఉమ్మడి సంకల్పాన్ని చాటాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విభిన్న రాజకీయ నేపథ్యాలు, ప్రాంతీయ ప్రాధాన్యాలు కలిగిన పార్టీలను ఈ అంశంపై సమీకరించడంలో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.

ఎన్నికల సంఘం తనపై వచ్చిన పక్షపాత ఆరోపణలను ఖండిస్తున్న నేపథ్యంలో, ప్రజల సందేహాలను నివృత్తి చేసేలా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని మంత్రి కోరారు. ప్రశ్నలకు ఆధారాలతో సమాధానమివ్వడం, తప్పులు జరిగితే సరిదిద్దడం, పరిశీలనను స్వాగతించడం ద్వారా సంస్థలపై విశ్వాసం బలపడుతుందన్నారు.

"రాజ్యాంగ సంస్థల ప్రతిష్ఠకు పారదర్శకతే కవచం. జవాబుదారీతనమే బలం. ప్రశ్నించే స్వరాన్ని అనుమానించడం వల్ల విశ్వాసం పెరగదు. ప్రజలకు సమాధానం చెప్పే బాధ్యత నుంచి ఏ వ్యవస్థా తప్పించుకోలేదు. అధికారంలో ఎవరు ఉన్నా రాజ్యాంగమే హద్దు; ప్రజల తీర్పే పాలనకు ఆధారం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజల సమస్యలను వినడం, వాటిపై నిలదీయడం, విభిన్న శక్తులను సమీకరించడం, రాజ్యాంగబద్ధ మార్గాల్లో పోరాడటం వంటి నాయకత్వ లక్షణాలు రాహుల్ గాంధీలో స్పష్టంగా కనిపిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రధానమంత్రిగా దేశానికి సమర్థ నాయకత్వాన్ని అందించగలరన్న తన విశ్వాసానికి ఈ పోరాటం మరింత బలం చేకూరుస్తోందన్నారు. దేశ నాయకత్వంపై తుది నిర్ణయం భారత ప్రజలదేనని పేర్కొన్నారు.

"ఒక్క అర్హుడి ఓటు అన్యాయంగా తొలగిపోయినా దాన్ని సరిదిద్దే వరకు ప్రశ్నిస్తాం. ఒక్క పౌరుడి హక్కుకు భంగం కలిగినా దాని పరిరక్షణ కోసం నిలబడతాం. ఓటు నిలిస్తే ప్రజల అధికారం నిలుస్తుంది. ప్రజల అధికారం నిలిస్తే రాజ్యాంగం సజీవంగా ఉంటుంది. ప్రతి ఓటును కాపాడే రాహుల్ గాంధీ పోరాటానికి అండగా నిలుస్తాం" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు.

సైబర్ నేర ముఠాలకు చెక్

హైదరాబాద్‌లో 13 రాష్ట్రాలు, 11 కేంద్ర సంస్థల కీలక భేటీ

డీజీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్,మహానాడు:దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ సైబర్ నేర ముఠాలను కట్టడి చేసేందుకు 13 రాష్ట్రాలు, 11 కేంద్ర భాగస్వామ్య సంస్థలు చేతులు కలిపాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ సమన్వయంతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ సమావేశం నిర్వహించారు.సైబర్ నేరాల నియంత్రణ, రాష్ట్రాల మధ్య సమాచార మార్పిడి, పరస్పర దర్యాప్తు సహకారం, నేరాల హాట్‌స్పాట్‌ల గుర్తింపు, వ్యవస్థీకృత ముఠాలపై ఉమ్మడి చర్యలు ఈ సమావేశ ప్రధాన లక్ష్యాలుగా నిర్ణయించారు. దేశవ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లో జేసీసీటీలు పని చేస్తున్నాయి.

తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ జేసీసీటీ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. 2024-25లో దేశవ్యాప్తంగా సైబర్ నేరాల ఫిర్యాదులు 24 శాతం పెరగగా, తెలంగాణలో 3 శాతం తగ్గాయని తెలిపారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాల వల్ల జరిగిన ఆర్థిక నష్టాలు 4 శాతం మాత్రమే తగ్గితే, తెలంగాణలో 20 శాతం తగ్గినట్లు వెల్లడించారు.

సైబర్ నేరాలు ప్రస్తుతం వ్యవస్థీకృత పరిశ్రమగా మారాయని డీజీపీ పేర్కొన్నారు. నేరం జరిగిన తర్వాత డబ్బును తిరిగి రాబట్టడమే కాకుండా, అసలు నేరం జరగకుండా నిరోధించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నేరగాళ్లకు బాధితులను చేరుకునే మార్గాలు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు అందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శిఖా గోయల్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు రాష్ట్రాల సరిహద్దులను దాటి ఒకే నెట్‌వర్క్‌గా పనిచేస్తున్నారని, దర్యాప్తు సంస్థలు మాత్రం అధికార పరిధుల పరిమితుల్లో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కేసుల వారీ దర్యాప్తు విధానానికి బదులుగా రియల్‌టైమ్ సమాచార మార్పిడి, ఇంటెలిజెన్స్ ఆధారిత దర్యాప్తు, బహుళ రాష్ట్రాల సంయుక్త ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన సీపీఐ ప్రతినిధి బృందం



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సీపీఐ రాష్ట్ర, జాతీయ నాయకులతో కూడిన ప్రతినిధి బృందం కలిసింది. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు ముఖ్యమంత్రితో వివిధ అంశాలపై చర్చించారు. ఈ ప్రతినిధి బృందంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటీ నరసింహ, కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, కలవేణి శంకర్, బాల నరసింహ, బి. హేమంతరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి



మంత్రి సవిత రోడ్‌షో



పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మంత్రి సవిత రోడ్‌షో నిర్వహించారు.

ఈ సందర్భంగా కూటమి బలపరిచిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్‌షోలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్‌ను పేల్చివేసిందే కాంగ్రెస్

కేసీఆర్ అవినీతి వల్ల కూలిందంటూ దుష్ప్రచారం

బ్యారేజీ ద్వారా నేటికీ 22 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నిప్పులు



మేడిగడ్డ, మహానాడు:

మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్‌ను పేల్చివేసిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అవినీతి వల్లే మేడిగడ్డ బ్యారేజీ కూలిందని, కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని దుష్ప్రచారం చేసి కాంగ్రెస్ తప్పుడు పద్ధతిలో అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి రాజకీయ జీవితమే వెన్నుపోట్లు, కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ అని విమర్శించారు.



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధులతో కలిసి సోమవారం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నట్లు బ్యారేజీ ఎక్కడా కూలిపోలేదని, నేటికీ దాని ద్వారా 22 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉందని పేర్కొన్నారు.

రోజుకు రెండు టీఎంసీల చొప్పున నీటిని విడుదల చేసి ఇప్పటికే ఎస్ఆర్ఎస్పీలో 90 టీఎంసీలు నింపి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కళకళలాడేదని జీవన్‌రెడ్డి అన్నారు. అల్లీసాగర్, నిజాంసాగర్, గుత్ప ప్రాజెక్టులు నిండి వేలాది మంది రైతులకు కొత్త వెలుగు వచ్చేదని పేర్కొన్నారు. ఎక్కడ కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందోనన్న అక్కసుతో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్‌ను పేల్చివేసే కుట్రకు పాల్పడి, కాళేశ్వరం ప్రాజెక్టును పడకేయించి తెలంగాణ భూములను ఎండబెట్టిన ద్రోహి రేవంత్‌రెడ్డి అని ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ ఒక లుచ్చా, లంగా, లఫంగా ప్రభుత్వమని జీవన్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ పాలిట కాంగ్రెస్ ఒక సైకో సైతాన్ సైన్యంలా మారి ప్రజలను హింసిస్తోందని ఆరోపించారు. కాల్చడాలు, పేల్చడాలు, కూల్చడాలు తప్ప కాంగ్రెస్‌కు ఏమీ చేతకాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఆర్ఎస్పీకి నీటిని విడుదల చేయకుంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలు తిరగబడి పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని జీవన్‌రెడ్డి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, జాజుల సురేందర్, హన్మంత్ షిండే, పుట్ట మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి విజయంతో రాష్ట్ర అభివృద్ధికి మరింత ఊతం

- బీజేపీ రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ

విజయవాడ, మహానాడు:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కూటమి విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బాణసంచా కాలుస్తూ, డప్పు వాయిద్యాల నడుమ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ (ఎన్డీఏ) కూటమికి ప్రజలు చారిత్రాత్మక విజయాన్ని అందించినట్లుగానే, తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే ప్రజాభిమానాన్ని పునరావృతం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులకు ప్రజలు మరోసారి సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు.



గత రెండున్నరేళ్లలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అందించిన ఆర్థిక సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనా విధానం, కూటమి ప్రభుత్వ సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేయడం, అమరావతి రాజధాని నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించడం, రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలు ప్రజల్లో కూటమిపై విశ్వాసాన్ని పెంచాయని పాకా వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి విజయంతో రాష్ట్రంలో అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని అన్నారు. పీవీఎన్ మాధవ్ సమన్వయంతో బీజేపీ శ్రేణులు కూటమి విజయానికి కృషి చేశాయని, కూటమిని ఎవరూ బలహీనపర్చలేరని స్పష్టం చేశారు.

బీజేపీ అధికార ప్రతినిధి యామినీ శర్మ మాట్లాడుతూ.. ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వంతో రాష్ట్రంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కనుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతో ఎన్డీఏ కూటమి మరింత బలోపేతమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాసరాజు, అధికార ప్రతినిధి షేక్ బాజీ, బీజేవైఎం నాయకులు నాగిరెడ్డి, దాసం సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉన్న కరెంటు ఇవ్వలేరు.. కొత్త కొనుగోళ్లు ఎందుకు?

27 వేల మెగావాట్లు అందుబాటులో ఉన్నా రైతులకు విద్యుత్ కోతలెందుకు?

ఈఆర్‌సీ ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ధ్వజం



హైదరాబాద్, మహానాడు: అందుబాటులో ఉన్న విద్యుత్తునే ప్రజలకు సక్రమంగా సరఫరా చేయలేకపోతున్న రాష్ట్ర ప్రభుత్వం... కొత్తగా వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ఎందుకు ఆరాటపడుతోందని మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. రైతుల పొలాలకు కరెంటు అందించడంలో చేతులెత్తేస్తూ, ప్రైవేటు సంస్థల నుంచి విద్యుత్ కొనుగోళ్లకు మాత్రం అత్యుత్సాహం ప్రదర్శించడం వెనుక అసలు ఉద్దేశమేమిటని నిలదీశారు. ఉన్న విద్యుత్తును వినియోగించకుండా, కొత్త కొనుగోళ్ల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపే ప్రతిపాదనలను ఆమోదించవద్దని విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ)కి విజ్ఞప్తి చేశారు.

"కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న చర్యల ఫలితంగా రాష్ట్రానికి దాదాపు 27 వేల మెగావాట్ల విద్యుత్తు అందుబాటులో ఉంది. డిమాండ్ 16 వేల నుంచి 17 వేల మెగావాట్ల మధ్య ఉంటూ, ఒక రోజు 20 వేల మెగావాట్లకు చేరిందని చెబుతున్నారు. 20 వేల మెగావాట్ల డిమాండ్ అనుకున్నా, అందుబాటులో ఉన్న విద్యుత్తును ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? ముందుగా దీనికి సమాధానం చెప్పాలి. ఉన్న కరెంటునే ఇవ్వలేని ప్రభుత్వం కొత్తగా కొని ఏం చేస్తుంది?" అని ప్రశ్నించారు.

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఈహెచ్‌టీ ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్ల విస్తరణలో పురోగతి లేదని జగదీష్‌రెడ్డి ఆరోపించారు. 20 వేల మెగావాట్ల డిమాండ్ వచ్చినా సరఫరా కొనసాగించేలా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవస్థలపైనే ఆధారపడుతున్నారని విమర్శించారు. కొత్తగా ఒక్క సబ్‌స్టేషన్ నిర్మించారా, ఒక్క కిలోమీటరు లైన్ వేశారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యుత్ కేంద్రాలను వినియోగించండి. అవన్నీ పక్కనపెట్టి కొత్త కొనుగోళ్ల పేరుతో ప్రజలపై భారం మోపుతామంటే ప్రశ్నించకుండా ఊరుకోం. ప్రజాప్రయోజనం లేని ఈ ప్రతిపాదనలను ఈఆర్‌సీ తిరస్కరించాలి" అని జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు.

బీసీల ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వ పెత్తనం తగదు

నిబంధనల పేరుతో బీసీల స్వయంప్రతిపత్తిని దెబ్బతీయొద్దు

మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ సమాజ నిర్మాణంలో, సంస్కృతిలో, ఉత్పత్తి రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న బీసీ కులాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరించడం తగదని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్వహణలో ప్రభుత్వ పెత్తనం సరికాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ జోక్యం ఉండకూడదనే ఉద్దేశంతోనే కుల సంఘాల ట్రస్టులను ఏర్పాటు చేసి, భవనాల నిర్వహణ బాధ్యతలను వాటికి అప్పగించామని తెలిపారు. నిధులు విడుదల చేయకుండా, భవనాల నిర్మాణాలను పూర్తి చేయకుండా ఇప్పుడు వాటిపై ప్రభుత్వ పెత్తనం ఏమిటని ప్రశ్నించారు.

కేసీఆర్ ఎంతో దూరదృష్టితో భవిష్యత్తులో కుల సంఘాల సమావేశాలు, విద్యా కార్యక్రమాలు, శుభకార్యాలు నిర్వహించుకునేందుకు కోట్ల విలువైన భూములను కేటాయించి, వాటిపై ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేశారు.

తనతో పాటు గంగుల కమలాకర్, ఇతర నాయకులు నెలల తరబడి కష్టపడి ట్రస్టులు ఏర్పాటు చేయించి, ఆయా సంఘాలకు స్థలాలు అప్పగించామని వివరించారు. ఇప్పుడు వాటిపై ప్రభుత్వ పెత్తనం చేయడం సరికాదన్నారు.

బీసీ కులాల ఆత్మగౌరవం, సామాజిక ఐక్యత, విద్యాభివృద్ధి కోసం నిర్మించిన ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వం నిబంధనల పేరుతో పెత్తనం చెలాయించడం సరికాదని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తాజాగా విడుదల చేసిన జీవో నంబర్ 14లోని మార్గదర్శకాలు బీసీ కుల సంఘాల స్వయంప్రతిపత్తిని హరించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కుల సంఘాలు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి, పిల్లల విద్యాభివృద్ధికి, సామాజిక సమావేశాల కోసం నిర్మించుకున్న భవనాల నిర్వహణలో ప్రభుత్వ అధికారుల జోక్యం ఎందుకని ప్రశ్నించారు.

ప్రతి కార్యక్రమానికీ అధికారుల అనుమతులు తీసుకోవడం, కమిటీల ఏర్పాటులో ప్రభుత్వ నామినేషన్లు, నెలవారీ నివేదికలు సమర్పించడం వంటి నిబంధనలు విధించడం బీసీ సంఘాల స్వేచ్ఛను హరించడమేనన్నారు.

బీసీల సంక్షేమం అంటే భవనాలు నిర్మించి చేతులు దులుపుకోవడం కాదని, వాటి నిర్వహణలో పూర్తి స్వయంప్రతిపత్తి కల్పించడమే నిజమైన సామాజిక న్యాయమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే జీవో నంబర్ 14ను పునఃసమీక్షించి, బీసీ కుల సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆత్మగౌరవ భవనాల నిర్వహణ బాధ్యతలను పూర్తిగా ఆయా కుల సంఘాలకే అప్పగించి, అనవసరమైన అధికారుల జోక్యాన్ని తొలగించాలని కోరారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే వారి స్వయంప్రతిపత్తికి అడ్డంకిగా మారకూడదని, బీసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం తమ పోరాటం కొనసాగుతుందని వి. శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు

Mahanaadu Media

7

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం నవంబర్ 04, 2026

తుఫాను సాయంపై కేంద్రానికి విజ్ఞప్తి

వరుస తుఫాన్లతో రాష్ట్రానికి భారీగా నష్టం

కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ

హోం మంత్రి తో ఒకే రోజు రెండుసార్లు ఫోన్‌లో మాట్లాడిన సీఎం

తుఫాన్ల ప్రభావం, పంట, ఆస్తి నష్టం, సహాయక చర్యల గురించి వెల్లడి



అమరావతి: అర్నబ్, మురసు తుఫాన్ల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. తుఫాను కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సంభవించిన పంట, ఆస్తి నష్టంతో పాటు ప్రజలకు కలిగిన ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను వివరిస్తూ కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి లేఖ రాశారు.

రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని తక్షణమే అందించాలని విజ్ఞప్తి చేశారు. మురసు తుఫాను ప్రభావం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేంద్ర మంత్రి ఫోన్ చేశారు. రాష్ట్రంలో తుఫాను పరిస్థితులు, జరిగిన నష్టం, సహాయక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్ర మంత్రికి వివరించారు.

ఒకే రోజు రెండుసార్లు అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రి, వరుస తుఫాన్ల కారణంగా రాష్ట్రానికి ఎదురైన నష్టాన్ని వివరించారు. అర్నబ్ తుఫాను ప్రభావం నుంచి రాష్ట్రం పూర్తిగా కోలుకోకముందే మురసు తుఫాను కారణంగా పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయని సీఎం వివరించారు.

రూ.343.95 కోట్ల మేర ప్రాథమిక నష్టం

మురసు తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని ఎనిమిది శాఖలకు సంబంధించి ప్రాథమికంగా సుమారు రూ.343.95 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ముఖ్యమంత్రి కేంద్ర హోంమంత్రికి వివరించారు. ఇందులో దాదాపు 94 శాతం నష్టం వ్యవసాయ రంగంలోనే ఉందని తెలిపారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో 465 గ్రామాల పరిధిలో 50,473 హెక్టార్లలో పంటలు దెబ్బ తిన్నాయని, 69,828 మంది రైతులు ప్రభావితమయ్యారని వివరించారు.

వీటిలో 45,900 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లిందని, వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రాథమికంగా రూ.324.22 కోట్ల నష్టం అంచనా వేసినట్లు తెలిపారు. బాపట్ల, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పంట నష్టం అధికంగా ఉందని, ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు.

తుఫాను ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ, అత్యవసర కార్యకలాపాల కేంద్రాలను అప్రమత్తం చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరావాస చర్యల కోసం 11 ఎస్‌డీఆర్ఎఫ్, 13 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేశామని తెలిపారు. ప్రభావిత జిల్లాల్లో 480 పాఠశాలలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 12,230 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వివరించారు.

కేంద్ర బృందం పర్యటన పై కృతజ్ఞతలు

తుఫాను నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర బృందాన్ని పంపినందుకు అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్న అనంతరం పంటలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్, సాగునీటి వనరులకు జరిగిన నష్టంపై సమగ్రంగా అంచనాలు రూపొందించి పూర్తి స్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని వెల్లడించారు.

వరుస తుఫాన్ల కారణంగా రాష్ట్రంపై పడిన ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగిన సహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు కేంద్రం అవసరమైన సహకారం అందించాలని కోరారు.

రాష్ట్రంలో తుఫాను ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో నష్టాలపై సమగ్ర అంచనాలు రూపొందించే ప్రక్రియను పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే చేపడతామని సీఎం తన లేఖలో పేర్కొన్నారు



విద్యార్థుల ఆలోచనలకు ప్రోత్సాహం

యువత నాయకత్వానికి నూతన వేదిక

వరంగల్ ఇంజినీరింగ్ విద్యార్థులతో కేటీఆర్ భేటీ

హైదరాబాద్, మహానాడు:

వరంగల్‌కు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులను వెంటబెట్టుకుని, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర కార్పొరేషన్ (విసిసి) మాజీ ఛైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి.. ఐటీ శాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ప్రస్తుత ఇంజినీరింగ్ విద్యార్థుల విద్య, ఉపాధి అవకాశాలు, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులు, యువతకు అవసరమైన నైపుణ్యాలపై కేటీఆర్‌తో విద్యార్థులు ఆసక్తికరంగా చర్చించారు.

వరంగల్ ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మక ఆలోచనలు, నాయకత్వ లక్షణాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు విద్యార్థులు వినూత్నంగా రూపొందించిన కార్యక్రమం గురించి కేటీఆర్‌కు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. విద్యార్థుల ఆలోచనను అభినందించిన కేటీఆర్.. వారి సృజనాత్మకతను ప్రోత్సహించారు. ఈ క్రమంలో లిట్?2026 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.

యువతలో అపారమైన ప్రతిభ ఉందని, వారికి సరైన వేదిక, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తే అద్భుతాలు సృష్టించగలరని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వరంగల్ యువ ఇంజినీర్ల ఆలోచనలు, ఆశయాలకు ప్రతిరూపంగా నిలవనున్న లిట్ 2026 కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ నియంతృత్వ పాలన నశించాలి

గోదావరిఖనిలో అభివృద్ధి పైలాన్ కూల్చివేత అత్యంత దుర్మార్గం

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, మహానాడు:

రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ స్థానిక ఎమ్మెల్యే నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామగుండం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధికి నిదర్శనంగా నిలిచిన 'అభివృద్ధి పైలాన్'ను మున్సిపల్ అధికారులు దొంగచాటుగా తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు నవంబర్ 3న ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో రామగుండంలో ఐటీ పార్కు, మౌలిక వసతులు, తాగునీటి పథకాలు సహా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఆ పనుల జ్ఞాపకార్థం గోదావరిఖని గాంధీనగర్‌లో పైలాన్‌ను నిర్మించామన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు ఈ అక్రమ కూల్చివేతకు పాల్పడ్డారని ఆరోపించారు.

మున్సిపల్ అధికారుల తీరుపై కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా విధులు నిర్వహించాల్సిన అధికారులు, మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు తొత్తులుగా వ్యవహరించడం



సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. "ఎమ్మెల్యే ఏది చెబితే అది చేయడమే అధికారుల పనా?" అని నిలదీశారు. రామగుండంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి అక్రమాలు కొత్తేమీ కాదని, గత కొన్ని నెలలుగా చివరకు దేవాలయాలను కూడా వదలకుండా కూల్చివేస్తున్నారని గుర్తుచేశారు.

అక్రమ కూల్చివేతను ప్రశ్నించినందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకులు మూల విజయ రెడ్డి, కౌశిక్ హరి, వ్యాళ్ళ హరీష్ రెడ్డి, మురళీధర్ రావుతో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన వారందరినీ తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల రోజు అరాచకం.. జగన్‌పై కేసు

పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అధికారులు కేసు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజు పులివెందుల ఆఫీసు దగ్గర వైసీపీ నేతలు, ఏజెంట్లతో కలిసి జగన్ ధర్నా చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి ఆందోళన చేపట్టారని ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పులివెందుల మున్సిపాలిటీలో తమ ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల్లోకి రాకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ జగన్ నిరసన చేపట్టారు. ఓటింగ్ జరుగుతున్న కీలక సమయంలో పులివెందుల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగడం ద్వారా జగన్ స్పష్టంగా ఎన్నికల నియమావళిని అతిక్రమించారు.

ఎన్నికల రోజున శాంతిభద్రతలకు విఘాతం కలగకూడదనే ఉద్దేశంతో ప్రచారాలు, నిరసనలపై నిషేధం ఉంటుంది. అయితే వీటిని



ఏమాత్రం లెక్కచేయకుండా, అధికారులపై ఒత్తిడి పెంచేందుకే వైసీపీ చీఫ్ జగన్ ఈ ధర్నా డ్రామాకు తెరలేపారు. ఓటర్లను భయాందోళనలకు గురిచేసేలా, స్థానిక ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టేలా ప్రవర్తించడం జగన్ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం.

పులివెందులలో ఓటమి భయం వల్లే జగన్ పోలింగ్ రోజున ఇలాంటి ఉద్రిక్తతలను సృష్టించేందుకు ప్రయత్నించారని స్థానికంగా చర్చ జరుగుతోంది. పులివెందులలో నిశ్శబ్దంగా జరగాల్సిన ఓటింగ్ ప్రక్రియను భంగపరచడం ద్వారా ఆయన రాజకీయంగా లబ్ధి పొందాలని చూశారు.

సొంత నియోజకవర్గంలోనే చట్టాన్ని మీరి ప్రవర్తించడం జగన్ రాజకీయ పతనానికి సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను, ప్రజాస్వామ్య విలువలను బేఖాతరు చేసే జగన్ వైఖరిని ప్రజలు చీ కొడుతున్నారు.

కూటమి ప్రభుత్వ పాలనపై పట్టణ, నగర ప్రజలు విశ్వాసం చూపారు

ఈవీఎం అయినా ఎం... బ్యాలెట్ అయినా విజయం కూటమిదే

జనసేనకి దక్కిన బలమైన మద్దతుకి కృతజ్ఞతలు

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

అమరావతి: నగర పాలక, పుర పాలక, నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి పక్షాలకు దక్కుతున్న అఖండ విజయాలు– మా ప్రభుత్వ పాలనకి దక్కిన మద్దతుగా భావిస్తున్నాము. ఇది ఎంతో అమూల్యమైన తీర్పు. మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల పట్టణ ప్రజలు విశ్వాసం కనబరుస్తున్నారు అనడానికి ఈ ఫలితాలే నిదర్శనం.

సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన పార్టీ ఈవీఎంలను నిందించింది. ఇప్పుడు బ్యాలెట్ ద్వారా చేపట్టిన స్థానిక ఎన్నికలలోనూ ప్రజలు అదే స్థాయి విజయం కూటమికి ఇచ్చారు. ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి పక్షాన ఉన్నారు.



మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీకి దక్కిన బలమైన మద్దతు ఎంతో విలువైనది. చైర్మన్, మేయర్ అభ్యర్థులకి దక్కిన విజయాలు, ఆధిక్యతలు పరిశీలిస్తుంటే– పట్టణ, నగర ప్రజలు జనసేనకి ఇస్తున్న ఆదరణ ఎంతో విలువైనది. వారు పార్టీ పట్ల కనబరిచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాము. జనసేన, టీడీపీ, బీజేపీలకి అండగా నిలిచిన ఓటర్లకు ధన్యవాదాలు. విజేతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ గెలుపు కోసం కృషి చేసిన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులకి, కార్యకర్తలకు అభినందనలు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారంతో.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అనుభవంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తాము. మునిసిపాలిటీ ఎన్నికల్లో వచ్చిన ఘన విజయాన్ని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ సాధిస్తామనే విశ్వాసం ఉంది.

పులివెందుల మహిళలు గెలిచారు

- ఇది పులివెందుల మహిళల విజయం
- స్వేచ్ఛకు శ్రీకారం చుట్టిన తొలి అడుగు

ఒక పిన్నికి (వివేకా భార్యకు) పుస్తెలు తెంపి కూడా.. ముల్లును ముల్లుతో తీయాలని మరో పిన్నిని (వైఎస్ మనోహర్ భార్య) పోటీలో నిలబెట్టింది సంధింటి ఫ్యాక్షన్ వారసత్వం.

భయపెట్టైనా తమ దశాబ్దాల ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని అనుకుంది కానీ, ప్రజల మనసులను గెలవాలని అనుకోలేదు.

మొదటి రోజు ప్రశాంతంగా పిన్నితో, తమ అభ్యర్థులతో నామినేషన్లు వేయించింది. కావాలని సగం వార్డుల్లో వేయలేదు. రెండో రోజు వేలాదిమందితో పోలీసుల బారికేడ్లను బద్దలు కొట్టుకుంటూ ప్రత్యర్థులను భయపెట్టాలని తీవ్రంగా ప్రయత్నించింది. ఫలితం.. బాష్ప వాయువు ప్రయోగం, గాల్లో కాల్పులు జరిగాయి. బుసలు కొట్టిన ఫ్యాక్షనిజం తోక ముడిచింది.

మూడో రోజు పోలీసులు అభ్యర్థించినా మిగిలిన ఆ వార్డుల్లో నామినేషన్లు వేయలేదు.

దశాబ్దాలుగా ఎప్పుడెప్పుడా అని తహతహలాడుతూ మిగిలిన రాష్ట్రంలోని పట్టణాల ప్రజల మాదిరిగా స్వేచ్ఛగా, పౌరుషంగా, గర్వంగా బతకాలని ఎదురుచూస్తున్న పులివెందుల ప్రజల ఆకాంక్షలను పసిగట్టింది సంధింటి వారసత్వం.

తీసిన ఫేక్ రీల్స్ సాక్ష్యాలుగా చూపుతూ కోర్టులకే చెవులు కుదరాం అనుకున్నారు. నామినేషన్లు వేయనివ్వలేదు అన్నారు. గడువు పెంచండి అన్నారు. కాల్పులు జరిగాయి కాబట్టి రద్దు చేయండి అన్నారు.

చివరికి ఓటేయండి అని ఆ వారసత్వం పులివెందులను నోరు తెరిచి అభ్యర్థించలేదు. వారి అహంకారం ప్రజలకు మరింత కారం పూసింది.

ముందు రోజు పరోక్షంగా "మా దయ వలన పచ్చగా బతుకుతున్నారు.. ఫ్యాక్షన్ పోయింది.. మళ్లీ పల్లెల్లో ఆ రోజులు వస్తాయి" అని గొడ్డలి పట్టిన అవినాశ్ రెడ్డి గొంతు ద్వారా పులివెందులను హెచ్చరించారు.

ఆ రోజు రాత్రి వస్తానన్న జగన్ రాలేదు. కానీ అదే రాత్రి తమ ఫ్యాక్షన్ అనుచరుడికి చెందిన ఫామ్‌హౌస్ వద్ద కార్లు, బైకులు తగలెట్టి, షూట్ చేసి, వాటిని తిప్పి భయపెట్టాలని చివరి ప్రయత్నం చేశారు.

పొలానికి, తాగడానికి ఎవరి హయాంలో నీరు వచ్చిందో ఆ ప్రాంత ప్రజలకు తెలుసు. అన్నిటికంటే వారికి కావాల్సింది ఆత్మగౌరవం. దాని కోసం తెగించారు. "మా ఓటు మేము వేసుకుంటాం" అంటూ ఇళ్ల నుండి మహిళలు పొద్దున నుండే పోటెత్తారు.

ఈ హఠాత్ పరిణామానికి బెంబేలెత్తుతూ "పొరుగూరు జనం" అంటూ నిందలేస్తూ, పెడబొబ్బలు పెడుతూ మధ్యాహ్నం రావాల్సిన జగన్ ముందుగానే దిగాడు.

స్వేచ్ఛగా ర్యాలీ తీస్తూ వచ్చాడు. జనం పోలింగ్ స్టేషన్ల దగ్గర బారులు తీరి ఉన్నారు.

అక్కడికి వెళ్లి చూసి జీర్ణం చేసుకునే నైజం జగన్‌కు లేదు.

ఓటేయడానికి వెళ్లినా క్యూలో నిలబడమని జనం తిరగబడతారనే భయంతో నేరుగా ఈసీ వద్దకు వెళ్లి "మొత్తం రీపోలింగ్ పెడితేనే నేను ఓటు వేస్తా" అని బెదిరించాడు.

"నేను అనుకుంటే పిలుపు ఇచ్చి పోలింగ్ ఆపేయగలను", "నేను చొక్కా మడత పెట్టి సైగ చేస్తే మా వాళ్లు ఎటాక్ చేస్తారు" అని చివరి అస్త్రం కూడా ప్రయోగించాడు.

యథావిధిగా ఎన్నికలు జరుగుతుంటే.. అక్కడ కూర్చోలేక "ఇది ప్రజాస్వామ్యమా?" అనే ఆక్రోశంతో లేచి ర్యాలీగా తిరిగి వెళ్ళిపోయాడు.

మరుసటి రోజు నాలుగు వార్డుల్లో రీపోలింగ్ కూడా పెట్టారు.

ఒక్క వారసుడు కూడా అటు రాలేదు.. పట్టించుకోలేదు.

ఎన్నికల కౌంటింగ్ ముందు రోజు వెళ్లి, "కౌంటింగ్ వాయిదా వేయండి, ఫలితాలు ప్రకటించకుండా ఆపండి" అని హైకోర్టును అభ్యర్థించారు.కోర్టు డిస్మిస్ చేసింది.

ఒక్క వారసుడు కూడా కనిపించలేదు.. ..ఫలితాలు వచ్చాయి.

పులివెందుల మహిళలు గెలిచారు. వారి చైతన్యం ఫ్యాక్షన్ చివరి వారసత్వాన్ని మట్టి కరిపించింది. మహిళలను అడ్డుపెట్టుకుని ఆకతాయిల మాదిరిగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలని చివరి వరకూ అడుగడుగునా అడ్డుపడ్డ ఆ ఇద్దరబ్బాయిలను తొక్కుకుంటూ పులివెందుల గెలిచింది.

వారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఈ చారిత్రాత్మక విజయం పులివెందుల మహిళలకే చెందుతుంది. ఇకమీదట మీ అభివృద్ధికి, స్వేచ్ఛకు అడ్డుగోడలు లేవు. సంధింటి ఆడపడుచుల కన్నీళ్లకు కూడా ఇది ఉపశమనం ఇస్తుంది.

పులివెందులకు అభినందనలు – శుభాకాంక్షలు.



www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు®

Mahanaadu Media

8

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం నవంబర్ 04, 2026 ||

పంజాబ్‌లో హంగ్ అసెంబ్లీ?


- భాస్కర్ యాప్ సర్వే

- అనూహ్య విజేతగా బిజెపి

భాస్కర్ యాప్ నిర్వహించిన ఒక సర్వే ప్రకారం, 2027 అసెంబ్లీ ఎన్నికలలో పంజాబ్ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కాంగ్రెస్‌తో గట్టి పోటీని ఎదుర్కోవచ్చు, అయితే బీజేపీ అనూహ్య విజేతగా నిలిచే అవకాశం ఉంది.

ఈ సర్వేను అక్టోబర్ 1 నుండి 15 మధ్య పంజాబ్‌లోని మొత్తం 117 అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహించారు. 102 నియోజకవర్గాల ఫలితాలను ప్రకటించగా, మిగిలిన 15 నియోజకవర్గాలలో ఒక నిర్ధారణకు రావడానికి తగినంత స్పందన రాలేదు.

రాష్ట్రంలో ఏ ఒక్క పార్టీ కూడా స్పష్టమైన మెజారిటీ సాధించే అవకాశం లేదని సర్వే సూచిస్తోంది. ఆప్, కాంగ్రెస్ చెరో 34 స్థానాల్లో ఓటర్ల మొదటి ఎంపికగా నిలిచాయి. 2022 అసెంబ్లీ ఎన్నికలలో, ఆప్ 92 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 18 స్థానాలు దక్కించుకుంది.



బీజేపీ గణనీయమైన లాభాలను ఆర్జించి అనూహ్య విజేతగా నిలిచే అవకాశం ఉంది. 30 నియోజకవర్గాలలో ప్రతిస్పందించిన వారిలో ఇది మొదటి ఎంపికగా నిలిచింది.

పంజాబ్‌లో ఆ పార్టీ ఎన్నడూ 19 సీట్లకు మించి గెలవలేదు. దాని ముసుపటి అత్యుత్తమ ప్రదర్శన 2007లో నమోదైంది, అప్పుడు అది శిరోమణి అకాలీ దళ్‌తో మిత్రపక్షంగా 23 సీట్లలో పోటీ చేసింది. ఈ సర్వే శిరోమణి అకాలీ దళ్ (ఎస్ఏడి)కు పెద్దగా ప్రోత్సాహాన్ని ఇవ్వలేదు.

ఆ పార్టీ కేవలం రెండు సీట్లలో మాత్రమే ఆధిక్యంలో ఉంది. మరోవైపు, ఎంపీ అమృత్‌పాల్ సింగ్ నేతృత్వంలోని 'అకాలీ దళ్-వారిస్ పంజాబ్ దే' పార్టీ ఒక నియోజకవర్గంలో ఆధిక్యంతో తన ఖాతాను తెరవగలిగింది.

మొత్తంగా, ఈ సర్వే ప్రకారం ఆప్ సుమారు 60 సీట్లను కోల్పోవచ్చని, కాంగ్రెస్, బీజేపీలు లాభాలను ఆర్జించవచ్చని సూచిస్తోంది. 2027 ఎన్నికల ఫలితాలు ఈ సర్వే అంచనాలకు అనుగుణంగా వస్తే, దాదాపు 58 సంవత్సరాల తర్వాత పంజాబ్‌లో హంగ్ అసెంబ్లీ ఏర్పడవచ్చు. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా స్పష్టమైన మెజారిటీ సాధించని చివరిసారి 1969 అసెంబ్లీ ఎన్నికలలో.

1966లో పంజాబ్ నుండి హర్యానా విడిపోయిన తర్వాత, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలు హిమాచల్ ప్రదేశ్‌లో కలిసిన తర్వాత, పంజాబ్‌లోని అసెంబ్లీ స్థానాల సంఖ్య 154 నుండి 104కు తగ్గింది.

అప్పట్లో మెజారిటీకి అవసరమైన స్థానాల సంఖ్య 53గా ఉండేది. 1969 ఎన్నికలలో, శిరోమణి అకాలీ దళ్ 43 స్థానాలను గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది.

కాంగ్రెస్ 38 స్థానాలను, భారతీయ జనసంఘ్ 8 స్థానాలను గెలుచుకోగా, ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 15 స్థానాలను కైవసం చేసుకున్నారు. తదనంతరం, అకాలీ దళ్, జనసంఘ్, ఇతర మిత్రపక్షాలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

పంజాబ్‌లో మాల్వా, దోవాబా, మాఝా అనే మూడు ప్రధాన రాజకీయ ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భిన్నమైన ధోరణులు కనిపిస్తున్నాయని సర్వే సూచిస్తోంది.

మాల్వా ప్రాంతంలో 69 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. పంజాబ్‌లో ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందో నిర్ణయించడంలో ఈ ప్రాంతం కీలక పాత్ర పోషిస్తుంది. 2022 ఎన్నికలలో, ఈ ప్రాంతంలో ఆప్ ఘనవిజయం సాధించి, మొత్తం 69 స్థానాలకు గాను 66 స్థానాలను గెలుచుకుంది.

ఈ సర్వే మాల్వాలోని 60 నియోజకవర్గాలకు సంబంధించిన ఫలితాలను వెల్లడించింది. దీని ప్రకారం, ఆప్ 21 స్థానాల్లో ఆధిక్యంతో అతిపెద్ద పార్టీగా కొనసాగే అవకాశం ఉంది.

అయితే, ఇది 2022 నాటి ఫలితాలతో పోలిస్తే 45 స్థానాల తగ్గుదలను సూచిస్తుంది. ఆప్ కు ఎదురుకానున్న ఈ తగ్గుదల వల్ల కాంగ్రెస్, బీజేపీలు ఎక్కువగా లబ్ధి పొందే అవకాశం ఉంది.

2022లో మాల్వాలో కేవలం రెండు స్థానాలు మాత్రమే గెలుచుకున్న కాంగ్రెస్, ఈసారి తన స్థానాల సంఖ్యను 19కి పెంచుకోవచ్చు. గత ఎన్నికల్లో ఒక్క స్థానాన్ని కూడా గెలవలేకపోయిన బీజేపీ, ఈ సర్వే ప్రకారం 17 స్థానాలను కైవసం చేసుకునే అవకాశం ఉంది.

2022లో లుధియానా జిల్లాలోని 'దాఖా' స్థానాన్ని మాత్రమే గెలుచుకున్న శిరోమణి అకాలీ దళ్, ఈసారి మరో స్థానాన్ని అదనంగా గెలుచుకునే అవకాశం ఉంది. దళితుల జనాభా గణనీయంగా ఉన్న దోవాబా ప్రాంతంలో 23 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.

వీటిలో 19 నియోజకవర్గాలకు సంబంధించిన సర్వే ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది స్థానాల్లో మొదటి ప్రాధాన్యత కలిగిన పార్టీగా నిలిచింది; . ఇది ఈ ప్రాంతంలోని అన్ని పార్టీల కంటే ఎక్కువ.

2022 ఎన్నికల్లో దోబా ప్రాంతంలో కాంగ్రెస్ తొమ్మిది స్థానాలను గెలుచుకుంది. ఈసారి ఆ సంఖ్య ఒకటి తగ్గవచ్చు. 2022లో ఈ ప్రాంతంలో 10 స్థానాలను గెలుచుకున్న ఆప్, తాజా సర్వే ప్రకారం ఏడు స్థానాలను దక్కించుకునే అవకాశం ఉంది.

గత ఎన్నికల్లో కేవలం ఒకే ఒక్క స్థానాన్ని (ముకేరియన్) గెలుచుకున్న బీజేపీ, ఈసారి తన స్థానాల సంఖ్యను నాలుగుకు పెంచుకోవచ్చు. ఈ ప్రాంతంలో శిరోమణి అకాలీ దళ్ ఏ ఒక్క స్థానంలోనూ ఆధిక్యంలో ఉన్నట్లు కనిపించడం లేదు.

మాఝా: అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించే అవకాశం

మాఝా ప్రాంతానికి సంబంధించిన సర్వే ఫలితాలు అత్యంత ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పాకిస్తాన్‌తో సరిహద్దును పంచుకునే నాలుగు జిల్లాలతో కూడిన ఈ ప్రాంతం, వ్యూహాత్మకంగా అత్యంత సున్నితమైనది. అంతేకాకుండా, ఇది గతంలో ఖలిస్తాన్ ఉద్యమానికి బలమైన కేంద్రంగా కూడా ఉంది.

ఈ ప్రాంతంలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించే అవకాశం ఉంది. సర్వేలో పాల్గొన్న వారిలో మెజారిటీ ప్రజలు ఇక్కడి మొత్తం 25 అసెంబ్లీ నియోజకవర్గాలలో తొమ్మిది చోట్ల బీజేపీకి మొగ్గు చూపారు.

2022 ఎన్నికల్లో, మాఝా ప్రాంతంలో బీజేపీ కేవలం పఠాన్‌కోట్ స్థానాన్ని మాత్రమే గెలుచుకోగలిగింది. ఈ సర్వేలో కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది; ఆ పార్టీ ఏడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది.ఇది 2022లో సాధించిన సంఖ్యతో సమానం. గత ఎన్నికల్లో మాఝాలో 16 స్థానాలను గెలుచుకున్నఆప్ ఈసారి ఆరు స్థానాలకు పడిపోయే అవకాశం ఉందని సర్వే పేర్కొంది.

ఈ ప్రాంతంలో శిరోమణి అకాలీ దళ్ ఏ ఒక్క స్థానంలోనూ ఆధిక్యంలో ఉన్నట్లు కనిపించడం లేదు. మరోవైపు, ఎంపీ అమృత్‌పాల్ సింగ్ నాయకత్వంలోని 'వారిస్ పంజాబ్ దే' వర్గం, ఒక నియోజకవర్గంలో ఆధిక్యంలో ఉంటూ తన ఖాతాను తెరిచే అవకాశం ఉంది.

- సి.హెచ్ నరేంద్ర

వైసీపీని ప్రజలు గోదావరిలో కలిపేశారు..

మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కూటమిపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం

రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు

కాకినాడ, మహానాడు:

నేడు వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఉద్యోగులు, ప్రజలు కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారనే విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయని రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు అన్నారు. వైసీపీని ప్రజలు గోదావరిలో కలిపేశారని వ్యాఖ్యానించారు. కూటమిపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు.

పులివెందుల, పుంగనూరుతో పాటు అన్ని స్థానాల్లోనూ వైసీపీ చేతులెత్తేసిందని విమర్శించారు. జగన్ రోడ్లపై కూర్చుని నిరసనలు తెలిపినా ప్రజల తీర్పును మార్చలేకపోయారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు పెద్దపీట వేస్తున్న కూటమి వైపు ప్రజలు నిలుస్తున్నారని పేర్కొన్నారు.

కాకినాడలోని కొప్పవరం కార్యాలయంలో సామర్లకోట నుంచి కూటమి తరఫున పోటీ చేస్తున్న జెడ్పీటీసీ అభ్యర్థి ముసిరెడ్డి శ్రీరాములు, ఎంపీటీసీ అభ్యర్థి బండే చంద్రకళ రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి తన మద్దతు తెలియజేశారు. ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.



సామర్లకోటలో కూటమి అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఎల్లుండి జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ కూటమి పార్టీలు తమ సత్తా చాటబోతున్నాయని సానా సతీష్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు మరోసారి కూటమికే పట్టం కట్టబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోటకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురపోరులో ఉద్యోగులు ఏకపక్షం!

అమరావతి: పురపాలక ఎన్నికల్లో అటు కార్పొరేషన్లలోనూ, ఇటు మునిసిపాలిటీల్లోనూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్న తీరు ఆసక్తికరంగా మారింది.

పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులో దాదాపు 98% కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో కూటమి హవా కనిపించిందని తెలుస్తోంది.

కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగడం..ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడతలవారీగా చెల్లించడం..గత ప్రభుత్వ హయాంలో (2019-2024) ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులు, అనుభవాలను ఇంకా మర్చిపోకపోవడం..



ఇవన్నీ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిపై ప్రభావం చూపి, 80:20 ఓటింగ్ పడి ఉండవచ్చని రాజకీయ వర్గాలు, ఉద్యోగ వర్గాల్లో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

చీకటిలో వెలుగైన పోలీస్ సేవ!

సాయంత్రం ఐదు గంటలకే చీకట్లు కమ్ముకున్నాయి. హోరున వర్షం... బలమైన ఈదురుగాలులకు చెట్లు భయంకరంగా ఊగుతున్నాయి. కళ్లుచిట్లించి చూస్తే తప్ప రోడ్డు కనిపించడంలేదు. వైపర్లు వేగంగా పనిచేస్తున్నా దారి స్పష్టంగా కనిపించడం లేదు.

ఇంతలో నా ముందున్న కారు నెమ్మదించింది. ఎందుకు స్లో అయిందోనని ఆందోళనగా చూస్తే, రోడ్డుపక్కన ఎవరో అస్పష్టంగా కనిపించారు. ఆ కారు ముందుకు వెళ్లిన తర్వాత నా కారు కాస్త ముందుకు వెళ్లగానే ఆయన ఓ పోలీస్ కానిస్టేబుల్ అని తెలిసింది.





"ముందు పెద్ద చెట్టు కూలిపోయింది... చూసుకుని జాగ్రత్తగా వెళ్లండి" అంటూ వాహనదారులను అప్రమత్తం చేస్తున్నారు.

హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై, ఇబ్రహీంపట్నం సమీపంలో ఈరోజు జరిగిన సంఘటన ఇది.

ఆ కుండపోత వర్షంలో, చీకటిలో, బలమైన గాలుల మధ్య తన భద్రతను కూడా లెక్కచేయకుండా విధి నిర్వహిస్తున్న ఆ కానిస్టేబుల్‌కు ఏమని చెప్పాలి!

కారు ఆపి కిందకు దిగి ఒక్క థ్యాంక్స్ చెప్పలేకపోయానన్న బాధ మిగిలిపోయింది.

ప్రమాదం నుంచి మనల్ని కాపాడేవారు ఎప్పుడూ మనకు తెలిసినవారే కానక్కర్లేదు... కొందరు విధి నిర్వహణలో ఎదురయ్యే దేవుళ్లు ఉంటారు.

ఆ అజ్ఞాత పోలీస్ కానిస్టేబుల్‌కు మనస్ఫూర్తిగా సెల్యూట్.

- తుర్లపాటి రాజేష్

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజామోదంతో ఎన్డీఏ విజయ దుందుభి

- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమికి ప్రజలు మరోసారి తమ సంపూర్ణ మద్దతు, ఆశీర్వాదం అందించారని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజామోదంతో ఎన్డీఏ కూటమి విజయ దుందుభి మ్రోగించిందని పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు తమ విశ్వాసాన్ని ఓట్ల రూపంలో చాటుకున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పాలనకు ప్రజలు మద్దతు పలికారని పేర్కొన్నారు.

బీజేపీ, తెలుగుదేశం, జనసేన పార్టీల సమన్వయం, నాయకుల సమష్టి కృషి, కార్యకర్తల అంకితభావం ఎన్డీఏ కూటమి విజయానికి



బలమైన పునాదులుగా నిలిచాయని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం మరింత బాధ్యతతో పనిచేస్తుందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్, ఇండి కూటమి తప్పుడు ప్రచారాలను తిప్పికొడదాం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాశీచందర్ రావు పిలుపు

హైదరాబాద్: బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి మొజాంజాహీ మార్కెట్ కూడలి వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర సాగిన "ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకత్వాన్ని అంతం చేద్దాం." అనే నినాదంతో మహా పాదయాత్రలో ప్రజలు, బీజేపీ కార్యకర్తలు కనీవినీ ఎరుగని రీతిలో భారీగా తరలివచ్చి విజయవంతం చేశారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాశీచందర్ రావు కొనియాడారు.

పాదయాత్రలో అడుగడుగునా ఉత్సాహం నింపిన కార్యకర్తలకు, ప్రజలకు, భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా గారి తరఫున, తెలంగాణ బీజేపీ శాఖ తరఫున ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపైనా, బీజేపీపైనా, చివరకు దేశ రాజ్యాంగబద్ధ సంస్థలపైనా కాంగ్రెస్, ఇండి కూటమి పార్టీలు పచ్చి అబద్ధాలతో విష ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.

ముఖ్యంగా దేశ పౌరుల ప్రయోజనాల కోసం చేపడుతున్న ఎస్ఐఆర్ (ꟻ×=) ప్రక్రియపై తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను దగా చేయాలని, తప్పుదోవ పట్టించాలని కుట్రలు పన్నుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, ఇండి కూటముల ఈ విషపూరిత కుట్రలను, దుష్ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఎండగట్టడానికే సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి




అమిత్ షా హైదరాబాద్ గడ్డపై మన మధ్యకు వచ్చి ఈ రెండు కిలోమీటర్ల మహా పాదయాత్రలో మనతో కలిసి అడుగులు వేశారని గుర్తుచేశారు.

కాంగ్రెస్, ఇండి కూటమి చేసే అసత్య ప్రచారాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని రాశీచందర్ రావు స్పష్టం చేశారు.

రాప్తాడు ఉన్మాది ఎన్‌కౌంటర్‌పై హైకోర్టుకి వెళ్లిన వైసీపీ లాయర్

అనంతపురం జిల్లా రాప్తాడులో పదో తరగతి విద్యార్థిపై రంపంతో దాడి చేసిన ఉన్మాదికి మద్దతుగా.. మానవ హక్కుల పేరుతో కొంత మంది రంగంలోకి దిగారు. చిన్న పాపను రంపంతో నరికేసిన మానవ మృగాన్ని పోలీసులు ఎన్‌కౌంటర్ చేయడాన్ని తప్పు పడతూ సాల్మన్ రాజు అనే న్యాయవాది ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

LAW OFFICERS – STANDING COUNSEL – Appointment of Sri Solomon Raju Manchala, Advocate as Standing Counsel for A.P. State Road Transport Corporation- Orders - Issued.

LAW (G) DEPARTMENT

G.O.RT.No. 80 Dated: 22-03-2021
Read the following:

1.G.O.Rt.No.187, Law Department, dated: 06.12.2000.
2.G.O.Rt.No.191, Law (G) Department, dated:13.07.2020.
3. G.O.Rt.No.798, Law (G) Department, dated:02.05.2007.
4. From the Advocate General for the State of Andhra Pradesh, Nelapadu, Amaravati, Lr.No.65/2021, dated:22.02.2021.

*****

ORDER

Sri Solomon Raju Manchala, Advocate, is hereby appointed as Standing Counsel for A.P. State Road Transport Corporation for a period of three (3) years from the date of assumption of charge of the post or till the termination of their services, whichever is earlier. His conditions of service shall be in accordance with the Instructions issued in the G.O. 1st read above as amended from time to time.

2. He shall be paid monthly honorarium as per the orders issued in the G.O.3rd read above.

3. The date of assumption of charge of the post by the said Advocate may be intimated to the Government.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA RADESH)

V.SUNITHA
Secretary to Government (FAC),
Legal and Legislative Affairs & Justice.



దాఖలు చేశారు.

ఈ అంశంపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. సామాన్య ప్రజలంతా ఇలాంటి ఉన్మాదికి బ్రతికే అర్హత లేదని భావిస్తుంటే.. ఈ లాయర్ మాత్రం పోలీసుల తీరుని తప్పుపడుతూ.. కోర్టుకెక్కారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో.. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. ఇదే సాల్మన్ రాజును ఏపీఎస్ ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ పదవిలో నియమించారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వంటి అతి పెద్ద ప్రభుత్వ కార్పొరేషన్‌కి ప్రభుత్వ లాయర్‌గా నియమించారంటే.. వైసీపీ పెద్దలకు ఈయన ఎంత సన్నిహితుడో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు రాప్తాడు ఉన్మాదిని పోలీసులు ఎన్‌కౌంటర్ చేయడం అన్యాయం అంటూ హైకోర్టులో పిల్ దాఖలు చేయడంతో.. ఈ పిటిషన్ వెనుక జగన్ ఉన్నారని అంతా అనుకొంటున్నారు.

ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యలపై చేసిన పోరాటాల కంటే నేరస్తులు, అవినీతిపరుల పరామర్శలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన విషయం తెలిసిందే. తెనాలిలో గంజాయి బ్యాచ్‌కి పరామర్శ.. పలాసలో బైక్‌తో గొర్రెల కాపరిని గుద్ది చంపిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడికి మద్దతుగా నిలవడం, హత్యారోపణలు.. అవినీతి కేసుల్లో జైలుపాలైన వారిని కలవడం వంటి చర్యలతో తనది నేరగాళ్ల పక్షమని జగన్ చాలా సార్లు స్పష్టం చేశారు.

రాప్తాడులో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక కుటుంబం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని.. స్వయంగా జగనే చెప్పారు. సొంత పార్టీ కార్యకర్తను జగన్ కారు కింద తొక్కించిన ఘటన రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదు.

అలాంటి పార్టీకి అత్యంత సన్నిహితుడైన లాయర్.. చిన్న పాపపై పాశవికంగా దాడి చేసిన మానవ మృగానికి మద్దతుగా కోర్టుకెక్కిన వైనాన్ని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారు. మనసున్న ప్రతి ఒక్కరినీ కంట తడి పెట్టించిన ఈ అమానవీయ ఘటనను కూడా రాజకీయం చేస్తున్న వారిని ఏమనాలో ప్రజలే ఆలోచించుకోవాలి.

కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి దక్కిన గుర్తింపు ఈ విజయం

- జగన్ మోహన్ రెడ్డి చేసిన విధ్వంస పాలనను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదు

- ఈవీఎంలైనా, బ్యాలెట్ పేపర్లయినా ప్రజల తీర్పు మాత్రం కూటమి వైపే ఉంటుందని తేలిపోయింది

- సూపర్ సిక్స్ హామీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, టీపం 2.0 పథకాలే విజయానికి బాటలు వేశాయి

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

మంగళగిరి: రాష్ట్రంలోని 92 పురపాలక సంస్థల్లో ఎన్డీయే కూటమికి 93 నుంచి 95 శాతం స్థానాల్లో చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టి, కూటమి ప్రభుత్వంపై తమ అచంచలమైన విశ్వాసాన్ని చాటుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల నమ్మకం, కూటమి కార్యకర్తల అహర్నిశల శ్రమ వెరసి ఈ అపూర్వ విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమం, వేగవంతంగా సాగుతున్న అభివృద్ధి, అందిస్తున్న పారదర్శక సుపరిపాలన, కాపాడుతున్న సామాజిక న్యాయానికి ప్రజలు తమ ఓటు ద్వారా సంపూర్ణ ఆమోదముద్ర వేశారు.

పరిపాలనా దక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంపై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిబద్ధతపై, యువ నేత నారా లోకేష్ దార్శనికతపై, అలాగే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ప్రజలకున్న తిరుగులేని విశ్వాసానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష తార్కాణం.

తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతకు, రాష్ట్ర ప్రగతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారానికి ప్రజలు ముక్తకంఠంతో జై కొట్టారు. కూటమి ప్రభుత్వ విధానాలకు బ్రహ్మరథం పట్టారు. పార్టీల జెండాలను భుజాన మోసి, గెలుపు కోసం అలుపెరగక పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించిన అభ్యర్థులందరికీ నా ప్రత్యేక శుభాకాంక్షలు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు నిరంతరం శ్రమిస్తాం.



జగన్ విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదు

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగానైతే కూటమికి జనం బ్రహ్మరథం పట్టారో, ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేశారని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాగించిన ఐదేళ్ల విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదనడానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

వైసీపీ చేసిన విధ్వంసకర పాలన పట్ల ప్రజల్లో ఉన్న ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదు. ఇప్పటికైనా ఆ 'గొడ్డలి పార్టీ' వారు తమ తప్పుడు ప్రచారాలు, విష ప్రచారాలు మానుకోవాలి. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ, ఎక్కడో ఏదో జరిగిపోయిందంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా అనేక ఫేక్ ప్రచారాలు చేశారు.

ఎన్నికలు జరగకుండా అడ్డుకోవాలని దాదాపు 62 పిటిషన్లు కోర్టుల్లో వేసి అడ్డంకులు సృష్టించారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని వైసీపీ నాయకులు చూశారు కానీ, ప్రజలు చాలా విజ్ఞులు. ఎవరు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు? ఎవరు దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు? అనే పూర్తి స్పష్టత, అవగాహన ప్రజలకు ఉంది కాబట్టే వైసీపీని మరోసారి చిత్తుచిత్తుగా ఓడించారు.

ఈ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగినా కూటమి పార్టీలకే ప్రజలు పట్టం కట్టారు. దీన్నిబట్టి ఈవీఎంలు అయినా, బ్యాలెట్ పేపర్ అయినా ప్రజల నమ్మకం కూటమిపైనే ఉందని నిరూపితమైంది. అటు పులివెందుల, ఇటు పుంగనూరు వంటి ప్రాంతాల్లో వైసీపీ నాయకులు కావాలని సృష్టించిన ఘర్షణలు, అరాచకాలు తప్ప.. రాష్ట్రవ్యాప్తంగా మిగతా అన్ని చోట్ల ఎన్నికలు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి.

వైసీపీ చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ అద్భుత విజయం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన కూటమి కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితం. పార్టీల జెండాలు మోసి పోరాడిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు, సెల్యూట్. అలాగే గెలుపొందిన అభ్యర్థులందరికీ నా ప్రత్యేక శుభాకాంక్షలు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన, సామాజిక న్యాయానికి ప్రజలు ఓటు ద్వారా జై కొట్టారు.

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు ®

Mahanaadu Media


9

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం నవంబర్ 04, 2026

స్థానిక ఎన్నికల్లో సుప్రీంకోర్టు ఆదేశాల్ని లెక్కచేయని ఎస్ఈసీ

- ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఎస్ఈసీని కోరిన వైఎస్సార్సీపీ

- ఎస్ఈసీకి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి లేఖ



తాడేపల్లి: రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందర్భంగా అక్రమాలు చోటు చేసుకుంటున్నా చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండిపోతున్న రాష్ట్ర ఎన్నికల కమిషన్.. సుప్రీంకోర్టు ఆదేశాలనూ బేఖాతరు చేయడంపై వైఎస్సార్సీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఎస్ఈసీ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న ఘటనలపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతూ

వైఎస్సార్సీపీ ఇవాళ 16 వేర్వేరు ఫిర్యాదులు చేసింది. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఎస్ఈసీకి లేఖలు రాశారు.

రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని సమస్యాత్మక ప్రాంతాల్లో గతంలో చోటు చేసుకున్న ఘటనల్ని దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సీసీటీవీ, వీడియోగ్రఫీ ఏర్పాటు, అదనపు పోలీసు బలగాలు మోహరించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను కోరింది.



భారీ మెజారిటీతో రేపల్లె చైర్‌పర్సన్‌గా
కుర్రా అవర్ణ విజయం

రేపల్లె: మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కుర్రా అవర్ణ ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి చిమట లక్ష్మిపై 14,371 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. రేపల్లె చైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి కుర్రా అవర్ణ ఎన్నికయ్యారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి చిమట లక్ష్మిపై 14,371 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. భారీ మెజారిటీతో విజయం సాధించడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఫలితాలు వెలువడిన వెంటనే కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవాలు నిర్వహించారు. తనను గెలిపించిన రేపల్లె ప్రజలకు కుర్రా అవర్ణ కృతజ్ఞతలు తెలిపారు.

వినుకొండ పురపాలక సంఘం చైర్మన్
ఎన్నికల్లో కూటమి విజయం

- 5,445 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి చేరుకుంపాలెం షమీమ్ ఖాన్ ఘన విజయం



వినుకొండ: పురపాలక సంఘం చైర్మన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చేరుకుంపాలెం షమీమ్ ఖాన్ విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన పోరులో సమీప ప్రత్యర్థిపై 5,445 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో వినుకొండ పురపాలక సంఘం చైర్మన్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుంది.

540 ఓట్ల మెజార్టీతో వాసిరెడ్డి పద్మ
కుమార్తె మేఘన ఘన విజయం



జగ్గయ్యపేట: కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా 31వ వార్డు నుంచి పోటీ చేసిన వాసిరెడ్డి పద్మ కుమార్తె మేఘన విజయం సాధించారు. మంగళ వారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో మేఘన తన సమీప ప్రత్యర్థిపై 540 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో జనసేన శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

ఇది చంద్రబాబు విజన్

- ఆధారాలతో ఆనంద్ మహీంద్రా ట్వీట్!

ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిపై చేసిన ఆసక్తికరమైన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఇండియాలో పేదరికం వేగంగా తగ్గుముఖం పడుతోందంటూ వరల్డ్ బ్యాంక్ విడుదల చేసిన రిపోర్టుపై స్పందించిన ఆయన, పేదరిక నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తున్న నాంది ఫౌండేషన్ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. 28 ఏళ్ల కిందట చంద్రబాబు నాయుడు చూపిన చొరవతోనే ఈ సంస్థ రూపుదిద్దుకుందని మహీంద్రా స్పష్టం చేశారు.

నాంది ఫౌండేషన్ 28వ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడిన ఆనంద్ మహీంద్రా, ఈ సంస్థ స్థాపనకు అసలు సూత్రధారి చంద్ర బాబు నాయుడే అని తెలిపారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ కే. అంజిరెడ్డిని ఈ సంస్థకు వ్యవస్థాపక చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాల్సిందిగా చంద్రబాబే ఒప్పించారని వివరించారు. ఆ తర్వాత డాక్టర్ అంజిరెడ్డి విజ్ఞప్తి మేరకు తాను ఈ సంస్థలో భాగస్వామినయ్యానని, నాటి నుంచి నేటి వరకు ఈ ప్రయాణంలో పనిచేయడం తనకు ఎంతో తృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు.



2011 నుండి 2023 మధ్య కాలంలో భారతదేశంలో దాదాపు 49.6 కోట్ల మంది అత్యంత వేగంగా పేదరికం నుంచి బయటపడ్డారని బ్లూమ్‌బెర్గ్ ప్రచురించిన వరల్డ్ బ్యాంక్ కథనాన్ని తన ట్వీట్‌లో ఆనంద్ మహీంద్రా ప్రస్తావించారు. అలాగే అమెరికాకు చెందిన ప్రసిద్ధ ప్రిడిక్షన్ మార్కెట్ వేదిక ఖుశ్రీంష్ఠఅ కూడా భారత్‌లో తీవ్రమైన పేదరికం దాదాపు 0%కి పడిపోయిందని పేర్కొన్న విషయాన్ని ఆధారాలతో సహా ట్వీట్‌లో ప్రస్తావించారు.

పేదరికం అనేది కేవలం ఆదాయం లేకపోవడం మాత్రమే కాదని, అవకాశాలు, ఆత్మవిశ్వాసం కొరవడటమేనని మహీంద్రా అభిప్రాయపడ్డారు. నాంది ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 1 కోటి మంది ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చామని, 5 లక్షల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చామని చెప్పారు.

అరకు కాఫీ , నాన్ని కలీ వంటి ప్రాజెక్టులతో గ్రామీణ ప్రాంతాల్లో సేంద్రీయ వ్యవసాయం, మహిళా సాధికారత ద్వారా తెచ్చిన మార్పును చూపే ఓ వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. చంద్రబాబు నాటి విజన్ ఈరోజు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిందని మహీంద్రా కొనియాడారు.

నెల్లిమర్లలో స్వతంత్ర అభ్యర్థి లెంక అప్పల నాయుడు విజయం

- చైర్‌పర్సన్ ఎన్నికలో 7,605 ఓట్లు సాధించిన లెంక అప్పల నాయుడు

- 23 వార్డుల్లో టీడీపీ 10, స్వతంత్రులు 6, జనసేన 4, వైఎస్సార్‌సీపీ 3 స్థానాలు



విజయనగరం : నెల్లిమర్ల నగర పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. చైర్‌పర్సన్ స్థానంతో పాటు మొత్తం 23 వార్డులకు సంబంధించి ఆరు రౌండ్లలో జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం తుది ఫలితాలు వెల్లడయ్యాయి. చైర్‌పర్సన్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన లెంక అప్పల నాయుడు 7,605 ఓట్లు సాధించి విజయం సాధించారు.

చైర్‌పర్సన్ ఎన్నికలో అభ్యర్థుల వారీగా నమోదైన ఓట్ల వివరాలు పరిశీలిస్తే, స్వతంత్ర అభ్యర్థి లెంక అప్పల నాయుడుకు 7,605 ఓట్లు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి 4,007 ఓట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 3,056 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 71 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 112 ఓట్లు నమోదయ్యాయి. 570 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు.

ఎన్నికల ఫలితాల్లో టీడీపీకి అత్యధిక వార్డులు

నెల్లిమర్ల నగర పంచాయతీ ఎన్నికల తుది ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ 10 వార్డులను కైవసం చేసుకుని అత్యధిక స్థానాలు సాధించిన పార్టీగా నిలిచింది. స్వతంత్ర అభ్యర్థులు ఆరు వార్డుల్లో విజయం సాధించగా, జనసేన నాలుగు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు వార్డులను దక్కించుకున్నాయి.

చైర్‌పర్సన్ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి లెంక అప్పల నాయుడు విజయం సాధించడం, వార్డుల ఎన్నికల్లో వివిధ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా గెలుపొందడం నెల్లిమర్ల నగర పంచాయతీ ఎన్నికల ప్రత్యేకతగా నిలిచింది.

విశాఖ అభివృద్ధి, నగర ప్రశాంతతకు ప్రజల మద్దతు

- **జీవీఎంసీ ఎన్నికల్లో కూటమికి ప్రజల ఘన విజయం అందించారు**
- **కూటమికి విజయాన్ని అందించిన విశాఖ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు**
- **సమిష్టి కృషి, సమన్వయంతోనే ఈ ఫలితాలు**
- **ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు**
- **డాక్టర్ ముక్కా శ్రావణి రూపంలో విశాఖకు యువ నాయకత్వం లభించింది..**
- **ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్**

విశాఖపట్నం: జీవీఎంసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు అందించిన విజయంపై విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ హర్షం వ్యక్తం చేశారు. విశాఖ నగర అభివృద్ధి, ప్రశాంతత, పునర్నిర్మాణం, మెరుగైన పాలనను ఆకాంక్షిస్తూ ప్రజలు తమ తీర్పును వెల్లడించారని పేర్కొన్నారు. కూటమిపై విశ్వాసం ఉంచి విజయాన్ని అందించిన విశాఖ నగర ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాఖలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, 2024లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రారంభమైన అభివృద్ధి ప్రయాణానికి జీవీఎంసీ ఎన్నికల ఫలితాలు మరింత ఉత్సాహాన్ని అందించాయని అన్నారు.



ఈ ఎన్నికల్లో కూటమి నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారని శ్రీభరత్ తెలిపారు. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నాయకులు, శ్రేణులు సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి కృషిని అభినందించారు

తెలంగాణ కవులు, కళాకారులు
మళ్లీ గళమెత్తాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: సమాజాన్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత తెలంగాణ కవులు, కళాకారులదేననీ, వారంతా ఐక్యమై మళ్లీ గళమెత్తాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ వికాససమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఖైరతాబాద్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్ లో మంగళవారం జరిగిన ప్రజాకవి, గోదావరి గొంతుక మల్లావరుల సదాశివుడు అవార్డు ప్రదానోత్సవ సభలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఇవాళ రాష్ట్రంలో వచ్చింది ఎల్ నినో కరువు కాదని, ఈ పాలకులు



తెచ్చిన కరువు అని, కేసీఆర్ మీద కోపంతో కాళేశ్వరం నీళ్లు ఆపకుండా, రిజర్వాయర్లలో, చెరువుల్లో నింపకుండా తెలంగాణను ఎండబెడుతున్నారని కేటీఆర్ అన్నారు. సమైక్య రాష్ట్రం నాటి కరువుతో.. మల్లావర్ముల పాట అవసరం మళ్లీ వచ్చింది

'తలాపునా పారుతుంది గోదారీ.. నా చేనూ, నా చెలకా ఎడారీ' అని మల్లావర్ముల సదాశివుడు దశాబ్దాల క్రితం సమైక్య రాష్ట్రం నాటి పరిస్థితులకు అనుగుణంగా రాసిన పాట అవసరం మళ్లీ వచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కేసీఆర్ ముందుచూపుతో మిషన్ కాకతీయతో చెరువుల పూడికతీత, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, కొత్త ప్రాజెక్టుల నిర్మాణంతో పదేళ్లపాటు రైతుల పంటలకు పుష్కలంగా నీళ్లు అంది ఏ రంధిలేకుండా వ్యవసాయం చేసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. ఏడాదికి రెండు పంటలు కలిపి మూడుకోట్ల టన్నుల వరిధాన్యం పంట పండి, తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

ఇవాళ ఈ పాలకుల ముందుచూపు లేక కరువు పరిస్థితులు నెలకొన్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం నీళ్లు రైతులకు వరంగా మారితే, ఇపుడు ఈ పాలకులు నదుల్లో నీళ్లు వృథాగా పోతున్నా, ఆ నీళ్లను ఆపి, రిజర్వాయర్లు నింపి, చెరువులను నింపకపోవడంతో రాష్ట్రం కరువుపాలైందన్నారు. అందుకే తెలంగాణ కవులు, కళాకారులు ఇవాళ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై సాహిత్య ఉద్యమం చేయాలని కేటీఆర్ కోరారు. మల్లావర్ముల సదాశివుడు స్మారక పురస్కారాన్ని 2024--25 సంవత్సరానికి ప్రముఖ కవి, కథారచయిత డాక్టర్ చమన్ కు, 2025--26 సంవత్సరానికి సామాజిక విమర్శకులు, పరిశోధకులు డాక్టర్. సంగిశెట్టి శ్రీనివాస్ కు అవార్డును, నగదు పురస్కారాన్ని కేటీఆర్ అందజేశారు. రచయిత్రి తిరునగరి దేవకీదేవి, ప్రజా గాయకుడు కవ్వంపల్లి స్వామిలకు కేటీఆర్ చేతుల మీదుగా ప్రత్యేక సత్కారం చేసి, నగదును అందజేశారు.

తెలంగాణ వికాస సమితి గౌరవ అధ్యక్షులు, కవి, గాయకులు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, సమితి అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, తెలంగాణ వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, టీఎన్జీఓల జేఏసీ మాజీ ఛైర్మన్ దేవీ ప్రసాద్, రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ మాజీ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు విరాహత్ అలీలతోపాటు, కే.శే. మల్లావర్ముల కుమారులు విజయానంద్, వంశీ, కుమార్తె కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

లక్నో యూనివర్సిటీలో లైంగిక వేధింపులు, మత మార్పిడిల దుమారం!

లక్నోలోని కింగ్ జార్జ్ మెడికల్‌యూనివర్సిటీ (కేజీఎంయూ)లో లైంగిక వేధింపులు, మతం మారమని ఒత్తిడి, మహిళా ఉద్యోగులకు బెదిరింపులు, ఫిర్యాదులను అణచివేసే ప్రయత్నాలు వంటి ఆరోపణలు కలకలం రేపాయి.

పోలీసు దర్యాప్తు నివేదికలో విశ్వవిద్యాలయ ఉద్యోగుల పేర్లు ఉన్నాయి. అక్టోబర్ 30న, నివేదికలో పేర్కొన్న వారిపై చర్యలు తీసుకోవాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం యూనివర్సిటీని ఆదేశించింది. నవంబర్ 6న విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక మండలి ఈ నివేదికపై చర్చించనుంది.

యూనివర్సిటీలోని మహిళా వైద్యులు, ఉద్యోగులకు సంబంధించిన ఫిర్యాదుల తర్వాత ఈ విషయం ప్రజల దృష్టికి వచ్చింది. రెండు వేర్వేరు కేసులు పోలీసుల చర్యకు దారితీశాయి.

ఒక కేసులో, పాథాలజీ విభాగంలో జూనియర్ రెసిడెంట్ రమీజుద్దీన్ (రమీజ్ మాలిక్ అని కూడా పిలుస్తారు) తనను లైంగికంగా దోపిడీ చేశాడని, మతం మారి తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడని ఒక మహిళా రెసిడెంట్ డాక్టర్ ఆరోపించారు.

మరో కేసులో, పెళ్లి చేసుకుంటానని వాగ్దానం చేసి ఒక నర్సింగ్ విద్యార్థినిని లైంగికంగా దోపిడీ చేశాడని ఒక మెడికల్ ఇంటర్న్‌పై ఆరోపణలు ఉన్నాయి. రమీజుద్దీన్‌ను 2026 జనవరి 9న లక్నోలో అరెస్టు చేశారు.

అతని అరెస్టుకు దారితీసే సమాచారం అందించిన వారికి రూ. 50,000 రివార్డుతో పాటు, అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు డీసీపీ (పశ్చిమ) విశ్వజీత్ శ్రీవాస్తవ తెలిపారు.

అతని ఆచూకీ కనుగొనేందుకు పోలీసు బృందాలు నాలుగు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించాయి. ఈ కేసుకు సంబంధించి అతని తల్లిదండ్రులు సలీముద్దీన్, ఖతేజాలను కూడా ఇంతకుముందే అరెస్టు చేశారు. ఈ రెండు క్రిమినల్ కేసులు వేర్వేరుగా నమోదు చేశారు.

ఎస్‌టీఎఫ్‌ను ఎందుకు రంగంలోకి దించారు?

అతని అరెస్టు అనంతరం, కేజీఎంయూ ఆరోపణలపై అంతర్గత విచారణ జరిపింది. దాని విశాఖ కమిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ సోనియా నిత్యానంద్‌కు ఒక నివేదికను సమర్పించి, అతని అడ్మిషన్‌ను రద్దు చేయడంతో సహా అతనిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. మాజీ డీజీపీ భావేష్ సింగ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ప్రత్యేక వాస్తవ నిర్ధారణ కమిటీ మత మార్పిడి ఆరోపణలను పరిశీలించింది.

విస్తృత దర్యాప్తును స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)కు అప్పగించాలని కమిటీ సిఫార్సు చేసింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

యూపీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనను తాను పరిచయం చేసుకున్న ఒక వ్యక్తి, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరుగుతున్న మత మార్పిడులు, తాను "లవ్ జిహాద్"గా అభివర్ణించిన వాటిపై విచారణ కోరుతూ చేసిన ఫిర్యాదు నేపథ్యంలో, విస్తృతమైన ఎస్‌టీఎఫ్ విచారణ చేపట్టింది.

తదనంతరం, కేజీఎంయూ వ్యాప్తంగా మహిళా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులకు సంబంధించిన ఫిర్యాదులపై కూడా ఎస్‌టీఎఫ్ తన దర్యాప్తును విస్తరించింది. దాని నివేదికలో రమీజుద్దీన్‌తో సహా 12 మంది విశ్వవిద్యాలయ ఉద్యోగుల పేర్లు ఉన్నాయి.

దర్యాప్తులో ఏమని తేలింది?

ఉత్తర ప్రదేశ్ పోలీసుల స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) తన నివేదికను 2026 ఆగస్టు 25న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక కేజీఎంయూలోని నాలుగు విభాగాలైన పాథాలజీ, గాంధీ వార్డ్, మైక్రోబయాలజీ, రేడియాలజీలలో జరిగిన ఆరోపిత సంఘటనలను ప్రస్తావిస్తుంది. ఇందులో ఈ క్రింది ఫిర్యాదులు ఉన్నాయి:



మహిళా రెసిడెంట్ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందిపై శారీరక, మానసిక వేధింపులు.

మతం మార్చుకోవాలని, సహోద్యోగులను వివాహం చేసుకోవాలని మహిళలపై ఒత్తిడి.

వృత్తి, పరీక్ష ఫలితాలు లేదా ఉద్యోగంపై ప్రభావం చూపుతామని బెదిరింపులు.

కొంతమంది సీనియర్ ఉద్యోగులు ఫిర్యాదులను అణచివేయడానికి లేదా నిందితులను రక్షించడానికి చేసిన ప్రయత్నాలు.

ఒక కేసులో మైక్రోబయాలజీ విభాగంలో పనిచేస్తున్న 25 ఏళ్ల కాంట్రాక్ట్ కంప్యూటర్ ఆపరేటర్ ఒకరు ఉన్నారు. ఒక సీనియర్ ఉద్యోగి తనను వెంబడించి, వేధించాడని, మతం మార్చుకుని తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడని ఆమె ఫిర్యాదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆమె ఫిర్యాదు తర్వాత ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం.

అయితే, ఆ ఉద్యోగిపై ఎలాంటి ప్రభావవంతమైన చర్య తీసుకోలేదని, పైగా ఆ మహిళ కాంట్రాక్టును రద్దు చేశారని విచారణ నివేదిక ఆరోపిస్తోంది. మరో ఫిర్యాదులో, ఒక రెసిడెంట్ డాక్టర్ తన ఇద్దరు మహిళా సహోద్యోగులను బ్లాక్‌మెయిల్ చేసి, మతం మార్చుకోవాలని ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇవి విచారణ నివేదికలో నమోదు చేసిన ఆరోపణలు మాత్రమే. ఏ కోర్టు గానీ, విశ్వవిద్యాలయ క్రమశిక్షణా విచారణ గానీ వీటిని వాస్తవాలుగా నిర్ధారించలేదు.

ఎంతమంది పేర్లను పేర్కొన్నారు, వారి పాత్ర ఏమిటి?

ఎస్‌టీఎఫ్ నివేదికలో రమీజుద్దీన్‌తో సహా 12 మంది కేజీఎంయూ ఉద్యోగుల పేర్లు ఉన్నాయి. నివేదించిన వివరాల ప్రకారం, ఐదుగురు ఈ ఘటనలలో నేరుగా పాల్గొన్నారని ఆరోపణలు ఉండగా, మరో ఏడుగురు వారికి మద్దతు ఇచ్చారని లేదా వారిని రక్షించారని ఆరోపణలు ఉన్నాయి. మొదటి బృందంపై వేధింపులు, లైంగిక దోపిడీ, మతం మార్చుకోవాలని ఒత్తిడి వంటి ఆరోపణలు ఉన్నాయి.

రెండో వర్గంపై ఫిర్యాదులపై చర్యలు తీసుకోకపోవడం, నిందితులను రక్షించడం లేదా ఫిర్యాదుదారులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించడం వంటి ఆరోపణలు ఉన్నాయి.

అయితే, ఆ 12 మందిపై ఒకే రకమైన ఆరోపణలు లేవు. వారి వ్యక్తిగత పాత్రలు, బాధ్యతలను విడివిడిగా పరిశీలించాల్సి ఉంటుంది. విచారణ నివేదికలో పేరు ఉండటం అంటే ఒక వ్యక్తి దోషిగా తేలినట్లు కాదు.

విశ్వవిద్యాలయ పరిపాలనపై ఎందుకు ప్రశ్నలు తలెత్తుతున్నాయి?

మహిళా ఉద్యోగులు చేసిన ఫిర్యాదులను కేజీఎంయూ ఎలా నిర్వహించిందనే దానిపై ఈ విచారణ ప్రశ్నలను లేవనెత్తింది. ఫిర్యాదులు చేసిన మహిళలను కొందరు అధ్యాపకులు అణచిపెట్టడానికి ప్రయత్నించారని నివేదిక ఆరోపిస్తోంది. వారి కెరీర్‌కు నష్టం వాటిల్లుతుందని, పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తాయని లేదా ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఒక సందర్భంలో, మతం మారమని ఒత్తిడి చేశారని ఫిర్యాదు చేసిన ఒక మహిళ కుటుంబం, డిపార్ట్‌మెంట్ హెడ్ ఆమెను మానసికంగా అస్థిరంగా ఉందని వర్ణించారని, నిందితుడైన వైద్యుడిని సమర్థించారని ఆరోపించింది. ఒక కాంట్రాక్టు ఉద్యోగి వేధింపుల గురించి ఫిర్యాదు చేసిన తర్వాత తీసుకున్న చర్యను కూడా ఈ నివేదిక ప్రశ్నిస్తోంది.

ఒక కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ, ఆమె ఆరోపించిన ఉద్యోగిపై ఎలాంటి ప్రభావవంతమైన చర్య తీసుకోలేదని, ఆమె కాంట్రాక్టును రద్దు చేశారని నివేదిక ఆరోపిస్తోంది. ఫిర్యాదులు అందినప్పుడు అధికారులు అవసరమైన విధానాలను పాటించారా? లేదా? దాని అంతర్గత ఫిర్యాదుల వ్యవస్థ సరిగ్గా పనిచేసిందా? లేదా? అనే విషయాలను విశ్వవిద్యాలయం పరిశీలించాల్సి ఉంటుంది.

నివేదికలో పేర్కొన్న వ్యక్తులు ఎలాంటి చర్యను ఎదుర్కోవచ్చు?

2026 అక్టోబర్ 30న, ఉత్తర ప్రదేశ్ వైద్య విద్యా శాఖ, ఎస్‌టీఎఫ్ నివేదికలో పేర్కొన్న ఉద్యోగులపై కేజీఎంయూ చట్టం, 2002, విశ్వవిద్యాలయం శాసనాలు, 2011 ప్రకారం చర్యలు ప్రారంభించాలని కేజీఎంయూను ఆదేశించింది.

తీసుకున్న చర్యలపై ఒక నివేదికను సమర్పించాలని కూడా ఆ శాఖ విశ్వవిద్యాలయాన్ని కోరింది. కేజీఎంయూ తన క్రమశిక్షణా ప్రక్రియ ద్వారా ఈ ఆరోపణలను పరిశీలిస్తుంది.

ఈ విచారణ సాక్ష్యాలను, ప్రతి ఉద్యోగి పాత్రను పరిశీలిస్తుంది. దాని పరిశోధనల ఫలితాలు, వర్తించే విశ్వవిద్యాలయ నిబంధనలను బట్టి, క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చు. ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్దిష్ట శిక్షను ప్రకటించలేదు. శాఖాపరమైన, క్రిమినల్ విచారణల మధ్య తేడా ఉంది. విస్తృత ఆరోపణలపై క్రమశిక్షణా చర్యల కోసం ఎస్‌టీఎఫ్ నివేదిక విశ్వవిద్యాలయానికి సూచించింది.

నివేదికలో పేర్కొన్న వారిపై కొత్తగా క్రిమినల్ విచారణలు చేపట్టాలని సిఫార్సు చేయలేదని కేజీఎంయూ ప్రతినిధి డాక్టర్ కె.కె. సింగ్ తెలిపారు. గతంలోని రెండు క్రిమినల్ కేసులు వేరువేరు, వాటి పోలీసు దర్యాప్తు కొనసాగుతోంది.

కేజీఎంయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ సోనియా నిత్యానంద్ 2026 నవంబర్ 6న విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక మండలి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ మండలి నివేదికను పరిశీలించి, విచారణ ప్రక్రియపై చర్చించనుంది.

Published by Bodepudi Vignesh Managing Director on behalf of Mahanadu Media Pvt. Ltd. Editor: Marthi Subrahmanyam Phone: 9705311144 8019524591